నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 10, ఆగష్టు 2023 16 పేజీలు






### ధరఖాస్తుల స్వీకరణలో
# కరువైన స్పష్టత

- సందిగ్ధతలో అధికారులు
- అయోమయంలో లబ్ధిదారులు
- మరో 24 గంటల్లో ముగియనున్న గడువు
- మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరిన జనం

గుండాల, ప్రభాతవార్త : పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ర్త్రాష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన గృహలక్ష్మీ పథకం ధరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేకపోవడంతో అధికారులు సైతం తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గత కొన్ని ఏళ్ళు సొంతింటి కల లేకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం ఎదురుచూశారు. కాగా ఇటీవల ర్త్రాష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఇదిలా ఉంటే గృహలక్ష్మి పథకంలో నిలువ నీడలేని అనేక మంది నిరుపేద లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలు కోసం

2లో...

# ఘోరాతి ఘోరం

- 20 రోజులైనా పట్టించుకోని వైనం
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు

### ప్లెక్సీలే ఇక్కడి విద్యార్థులకు బాత్రూంలు



2లో...

రామన్నపేట, ప్రభాతవార్త : విద్యా వ్యవస్థ పట్ల పాలకులకు ఎంత చిత్తశుద్ధి ఉందో ఇక్కడి పాఠశాల పరిస్తితులే నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుంది. మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు లేక అక్కడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్లు స్ధానికులు తెలుపుతున్నారు. గ్రామస్తులు, యువకులు తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలలో ఉన్న బాత్రూంలను మరమ్మత్తులు చేయడానికి గత 20 రోజుల క్రితం వాటిని కూల్చివేసారు. కానీ నేటికి ఆ పనులు కొనసాగక పోవడంతో

### పెంచిన కమీషన్‌తో
# ప్రయోజనం

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2126 చౌకధరల దుకాణాలు
- కారుణ్య నియామకాలకు గ్రీన్‌సిగ్నల్
- రూ. 5 లక్షలు భీమా సౌకర్యం
- సమస్యల పరిష్కారంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న డీలర్లు



ప్రభాతవార్త, సూర్యాపేట : దశాబ్ద కాలంగా సమస్యలు పరిష్కరించాలని దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి సారి ప్రభుత్వం ఏదో ఒక హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. వారి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోలేదు. ముఖ్యమంత్రి, మంత్రులకు వినతిపత్రాలు అందజేసి సమస్యల గోడును వినిపించారు. ఫలితం లేకపోవడంతో మరోమారు జూన్ మాసంలో ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రాష్ట్ర చౌకధరల దుకాణాల అసోసియేషన్ జెఎసి నాయకుల తో ప్రభుత్వం చర్చలు జరిపి ఆందోళన చేపట్టకుండా నివారించగలిగింది. రేషన్ డీలర్ల సమస్యలు ముఖ్యమంత్రి, మంత్రుల నోటీస్‌లో ఉండడంతో ఈ నెల 8న హైద్రాబాద్‌లో రేషన్ డీలర్ల సంఘం జెఎసి నాయకులతో మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, మహ బూబ్‌అలీ చర్యలు జరిపి సమస్యల పరిష్కారానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

2లో...

# మందకొడి...

- రైతుబంధు సాయం కోసం తప్పని ఎదురు చూపు
- 5 ఎకరాలలోపు రైతులకే డబ్బులు జమ
- 5 ఎకరాల పైబడిన రైతులకు ఇంకా ఖాతాలో జమకాని నగదు
- ఖరీఫ్ పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు
- జిల్లాలో కొత్త రైతుల దరి చేరని రైతుబంధు

వివరాలు 2 లో..



నల్లగొండటౌన్ ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం మందకొడిగా సాగుతుంది. వానాకాలం సీజన్ ముగిసి యాసంగి మొదలైనా చాలా మంది రైతులకు పెట్టుబడి సాయం ఇప్పటి వరకు అందలేదు. యాసంగి సీజన్‌లో వ్యవసాయ పనులు కూడా మొదలయ్యాయి. రైతుబంధు అందకపోవడంతో పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్కార్ వెంటనే రైతుబంధు డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ చేసి ఆదుకోవాలని వారు వేడుకొంటున్నారు. జిల్లాలో రైతుబంధు సాయం మందకొడిగా సాగుతుంది. వానాకాలం సీజన్‌కు రైతుబంధు డబ్బులు జమ కాకపోవడంతో రైతులు ఇబ్బంది



# రైతు వేదికలకు నిధులేవి ...?

- 10 నెలలైనా విడుదల చేయని ప్రభుత్వం
- నెల ఖర్చులు రూ.15 వేలకు పైగానే
- ప్రభుత్వం చెల్లిస్తుంది రూ.9వేల మాత్రమే
- ఇవి కూడా ప్రతి నెల చెల్లించని వైనం
- ఆ క్లస్టర్ ఏఈవోలపైనే భారం
- నీరుగారుతున్న సర్కార్ లక్ష్యం



చింతలపాలెం ఆగస్ట్ 9 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు వేదికల నిర్వహణ భారంగా మారుతోంది. రైతు వేదికల నిర్వహణ ఖర్చులు 10 నెలలైనా విడుదల చేయలేదు. దీంతో వేదికల నిర్వహణ అస్తవ్యస్థంగా తయారైంది. వీటి నిర్వహణ భారం వ్యవసాయ విస్తరణ అధికారులపై (ఏఈవో)లపై పడుతుంది. విద్యుత్ బిల్లులు, స్వీపర్, తాగునీటి సౌకర్యం, జిరాక్స్, స్టేషనరీ, ఇంటర్‌నెట్ ఖర్చుల కోసం ప్రతినెల రూ.9వేల చొప్పున ఏఈవోలకు చెల్లించనున్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

2లో...

# రైతు వేదికలకు నిధులేవి ...?

మొదటి పేజీ తరువాయి

2022 ఏప్రిల్ నుంచి ఆగష్ట్ వరకు 5నెలలకు రూ.9వేల చొప్పున రూ.45వేలు ఏఈవోలకు చెల్లించింది. తర్వాత ఇప్పటి వరకు సుమారు 10నెలలుగానిధులు విడుదల చేయలేదు. దీంతో రైతు వేదికల నిర్వహణ భారంగా మారిందని ఏఈవోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏ మూలకు సరిపోను నిధులు..**

రాష్ట్ర ప్రభుత్వం నెలకు చెల్లిస్తున్న రూ.9వేలు ఏ మూలకు సరిపోవడం లేదు. గ్రామాలలో స్వీపర్, తాగునీరు పెట్టినందుకు కనీసం నెలకు రూ.4వేల వరకు ఖర్చువుతుంది. కరెంట్ బిల్లులు ప్రతినెల రూ.1000ల నుంచి రూ.1500 వరకు చెల్లించాల్సి వస్తుంది. ఇకపోతే జిరాక్స్, స్టేషనరీ, ఇంటర్‌నెట్, మైక్, స్నాక్స్, టీల కోసం తక్కువలో తక్కువ రూ.7 నుంచి రూ.8వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని ఏఈవోలు పేర్కొంటున్నారు. ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చిన నిధులకంటే అదనంగా ఏఈవోలకు రూ.5వేల వరకు భారం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. ఈ మద్యకాలంలో నిర్వహించిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతువేదికలలో వివిధ శాఖలకు చెందిన సమావేశాలు నిర్వహించారు. అప్పుడు కూడా ఏఈఓలపై అదనపు భారం పడిందన్నారు. ఒక్కొక్క క్లస్టర్‌కు రూ.5వేల ఎకరాల చొప్పున ఉండాల్సి ఉండగా చింతలపాలెం క్లస్టర్‌లో 10వేల ఎకరాలకుపైగా, దొండపాడు క్లస్టర్‌లో 7వేల ఎకరాలకుపైగా ఉండటంతో పనిభారం పెరిగి ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెపుతున్నారు. అదే విధంగా కాలం చెల్లిన ట్యాబ్‌లు, ఇంటర్‌నెట్ సరిగా పని చేయకపోవడంతో పంటల వివరాలు ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయలేకపోతున్నామన్నారు. ప్రభుత్వం రైతు వేదికల నిర్వహణ కోసం ఇచ్చే నిధులను కనీసం రూ.15వేలకు పెంచి ప్రతినెల నిధులు విడుదల చేయాలని, అలాగనే కొత్త ట్యాబ్‌లను అందజేయాలని కోరారు.

# ఘోరాతి ఘోరం...



మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు దొరికిన ఫెక్సీలను పాఠశాల ప్రహరీగోడకు అడ్డుగా కట్టి వాటినే బాత్రూంలుగా వాడకుంటుండటం నిజంగా ఘోరాతి ఘోరమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బాదను ఆ పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఎదుర్కొక తప్పడంలేదు. ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వం బయటి వారెవరినీ పాఠశాలల లోపలికి అనుమతించవద్దని విన్నూత్న జీ.వోను పాస్ చేయడంతో పాఠశాలలో ఇంకా అపరిష్కృతంగా నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి ఉపాధ్యాయులు అనుమతించేదని టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకిరెకంటి గణేష్ ఆరోపించారు. ఇక్కడి రాజకీయ నాయకులకు ఎన్నికలు తప్ప విద్యావ్యవస్థపై ఏ మాత్రం పట్టింపులేదని, ఇప్పటికైనా నేతలు పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా దృష్టి సారించేలా కోరాలని బుదవారం కుర్మ మహేంధర్, కాకి శ్రీకాంత్, ముఖేష్, అరవింద్, కిరణ్‌లు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి వినతి పత్రాన్ని అందించారు.

# మందకొడి...

మొదటి పేజీ తరువాయి

పడుతున్నారు. జిల్లాలో 5,32,434 మంది రైతులు రైతుబంధు పథకానికి అర్హులు కాగా వారందికీ రూ.623,02,73,545లు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు జిల్లాకు చెందిన 4,99,175 మంది రైతులకు సంబంధించిన డబ్బులు రూ.548, 11,79,029 ఖాతాల్లో జమ చేయడానికి రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషనరేట్ అధికారులు రంగారెడ్డి జిల్లా ట్రెజరీకి పంపించారు. అందులో 4,51,468 మంది రైతులకు రూ.417,82,54,166 మాత్రమే రైతుల ఖాతాల్లో ట్రెజరీ నుంచి జమ అయ్యాయి. ట్రెజరీకి పంపిన 47,707మంది రైతులకు సంబంధించిన డబ్బులు రూ.130,29,24,863 జయ చేయాల్సి ఉంది. గత నెల 26నుంచి రైతుల బ్యాంక్ ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ చేయడం ప్రారంభించారు. విడతల వారీలో భాగంగా ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు డబ్బులు జమ చేశారు.మొదటగా అర ఎకరం నుంచి మూడు ఎకరాలలోపు భూమి ఉన్న వారికి, ఆ తర్వాత 4 ఎకరాల నుంచి పదెకరాలలోపు ఉన్న రైతులకు డబ్బులు జమ చేస్తామని చెప్పిన మాటలు కార్యరూపం దాల్చుడంలేదు. జిల్లాలో కొందరు రైతులు నాట్లు వేసేందుకు పెట్టుబడికోసం రైతుబంధు డబ్బు కోసం ఎదురు చూస్తున్నారు. మరికొందరు రైతులు అప్పులు తెచ్చి నాట్లు వేశారు. ఇప్పటికీ రైతుబంధు అందకపోవడంతో తెచ్చిన అప్పులై వడ్డీలు పెరుగుతున్నాయని రైతులు మదనపడుతున్నారు.

**కొత్త రైతులకు అందని సాయం..**

రైతుబంధు సాయం కోసం కొత్త రైతులకు జమ కావడం లేదు. వానాకాలం సీజన్ తర్వాత సాగుభూములు కొనుగోలు చేసి పట్టా పుస్తకాలు పొందిన రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదు. కొత్తగా పట్టాపొందిన రైతులు తమ పేర్తు రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు ఆధార్‌కార్డు, పాస్‌పుస్తకం, బ్యాంక్‌ఖాతా నెంబర్ జిరాక్స్‌లు ఇవ్వాలి. డిసెంబర్ 20 వరకు పట్టా పొందిన వారికి సాయం జమ అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది. రైతులు తమ వివరాలు మండల వ్యవసాయాధికారులకు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.

**సకాలంలో రైతుబంధు అందడం లేదు..**

**– బొంతల శంకర్, నల్లగొండ**



గత ఏడాది జనవరి మొదటివారంలో యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతుబంధు నా ఖాతాలో జమ అయింది. ఎన్నికలు ఉంటే..డబ్బు ఖాతాల్లో త్వరగా జమ చేస్తున్నారు. నిధుల కొరత కారణంగానే డబ్బులు వేయడం లేదు.ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో రైతుబంధు వేయాలి.

**అర్హులందరికీ రైతుబంధు..**

**– సుచరిత, జిల్లా వ్యవసాయాధికారి**



అర్హులైన వారందరికీ రైతుబంధు వారి ఖాతాల్లో జమ చేస్తునాం. 5 ఎకరాలలోపు ఉన్న రైతుల ఖాతాల్లో కూడా రైతుబంధు జమ అవుతుంది. ఇపట్టి వరకు జిల్లాలో 4,51,468 మంది రైతుల ఖాతాల్లో రూ.417,82,54,166 కోట్లు జమ అయ్యాయి.

# ధరఖాస్తుల స్వీకరణలో కరువైన స్పష్టత

మొదటి పేజీ తరువాయి

ధరఖాస్తులు చేసుకునేందుకు పోటీపడుతున్నారు. ఈ పథకంలో లబ్ధి పొందాలనుకునే లబ్ధిదారులు ఈ నెల 10 లోపే మండల తహసిల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులు తీసుకోవాలంటూ సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ కావడంతో గ్రామల్లో ఒక్కసారి వేడెక్కిన వాతావరణం కనిపిస్తుంది. సొంత జాగా ఉన్న లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం అనేక మార్గదర్శకాలు జారీ చేసినప్పటికి లబ్ధిదారుల నుండి ధరఖాస్తులతో పాటు ఏఏ కాగితాలు పొందుపరిచారో స్పష్టత లేకపోవడంతో అనేక గ్రామాల్లో లబ్ధిదారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. వాస్తవంగా సొంతింటి నిర్మాణాల కోసం ఎన్నో ఏళ్ళుగా కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసినా లబ్ధిదారులకు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకంలో కొండంత ఉపశమనం లభించినప్పటికి మూడు రోజుల వ్యవధి ఇచ్చి ధరఖాస్తు చేసుకోవాలనే ఆదేశాలతో తల్లిదండ్రుల నుండి వంశపారపర్యంగా వచ్చిన ఇళ్ల స్థలాలను ఎలా డాక్యుమెంట్ రూపంలో ధరఖాస్తులో పాటు జత చేయాలో తెలవక అనేకమంది లబ్ధిదారులు తీవ్ర గందరగోళంకు గురవుతున్నారు. సొంత జాగాలు ఉన్న లబ్ధిదారులకు స్థలాలు ఉన్నట్లు ఎవ్వరూ ధృవీకరణ చేయాలో అధికారులకు స్పష్టత లేకపోవడంతో లబ్ధిదారులకు సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు సొంత జాగా ఉన్నట్లు ధృవీకరణ పత్రంతో పాటు కులం, ఆదాయం, ధృశీకరణ పత్రాలు పొందుపరచాల్సి ఉండడంతో ధరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజులు ఇవ్వడంతో ఎలా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందగలుగుతామని స్థానిక అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పలేక దాట వేత దోరణి అవలంభిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందడానికి అనేక మంది లబ్ధిదారులు పొదనంతా మీ సేవా కేంద్రాల వద్ద పడుకోవాల్సిన దుస్థితి మండల కేంద్రాల్లో నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గృహలక్ష్మి పథకాన్ని మరో 20 రోజుల పాటు పొడిగించి ఈ పథకంలో ధరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారులు ఏయే ధృవీకరణ పత్రాలు పొందుపరచాల్సి ఉంటుందో స్పష్టత ఇవ్వడంతో పాటు సొంతింటి జాగలు కలిగిన లబ్ధిదారులకు స్థలాలు ఉన్నట్లు ఎవరూ ధృవీకరణ పత్రాలు జారీ చేయాలో స్పష్టత ఇవ్వాల్సిన ఎంతైనా ఉంది. ప్రభుత్వ గుడిసె లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలనే బృహత్కర లక్ష్యంతో రూపొందించిన గృహలక్ష్మి పథకానికి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సాయాన్ని ఏ మేరకుకు అందేలా చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే...

# పెంచిన కమీషన్‌తో ప్రయోజనం

మొదటి పేజీ తరువాయి




ఎట్టకేలకు 13 సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మొగ్గు చూపడంతో డీలర్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నెలకు గౌరవ వేతనం రూ. 30 వేలు ఇవ్వాలని డీలర్లు డిమాండ్ చేయగా ప్రభుత్వం మాత్రం అందుకు అంగీకరించకుండా కమీషన్ పెంచుతున్నట్లు హామీ ఇవ్వడంతో జెఎసి నాయకులు అందుకు అంగీకరించారు. దీంతో తొమ్మిదేళ్లుగా చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కింది. ఒక దశలో రేషన్ డీలర్లుగా పనిచేయుటకు అయిష్టతను వ్యక్తం చేస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాలని డీలర్లు యోచిస్తున్న తరుణంలో కమీషన్ పెంపుతో పాటు పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇవ్వడంతో డీలర్లు సంతృప్తి చెందారు. గతంలో చౌకధరల దుకాణాల ద్వారా తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు ప్రజలకు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ప్రస్తుతం రేషన్ దుకాణాలు ఒక బియ్యానికే పరిమితమయ్యాయి. 2014 తరువాత క్రమక్రమంగా పామాయిల్, గోధుమలు, పంచదార, కిరోసిన్, కందిపప్పు తదితర నిత్యావసర వస్తువుల పంపిణీని నిలిపివేశారు. తెలుపు రేషన్ కార్డు కలిగిన వారికి మాత్రం బియ్యం అందిస్తున్నారు. దీంతో డీలర్లకు అంతగా ప్రయోజనం కలగడం లేదు. చెల్లించే కమీషన్ తక్కువగా ఉండడం, నెల వారీగా కమీషన్ ఇవ్వకపోవడంతో డీలర్లు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ క్రమంలోనే డీలర్లుగా కొనసాగడానికి అయిష్టతను కనబర్చిన సందర్భాలు అనేకం. డీలర్ల దశల వారీ ఆందోళనకు స్పందించిన ప్రభుత్వం కమీషన్ పెంచుతూ నిర్ణయించడంతో వారిలో ఆశలు చిగురించాయి. మెట్రిక్ టన్నుకు రూ. 900 నుండి 1400లకు పెంచుతూ వరాల జల్లు కురిపించడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2126 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 610, నల్లగొండ జిల్లాలో 1001, యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 డీలర్ షాపులు ఉన్నాయి. కమీషన్ పెంపు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 2126 రేషన్ డీలర్లకు లబ్ధి చేకూరనుంది. అంతే కాకుండా కరోనా సమయంలో సేవలందిస్తున్న పలువురు డీలర్లు మృతి చెందగా వారి వారసులకు కారుణ్య నియామకాల కింద డీలర్‌షిప్‌లు మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రతి డీలర్‌ను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురానున్నట్లు, వయో పరిమితి 40 ఏళ్ల నుండి 50 ఏళ్లకు పెంచనున్నట్లు, రేషన్ డీలర్లకు రూ. 5 లక్షలు భీమా సౌకర్యం వర్తింపజేయనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది. కమీషన్ పెంపుతో ప్రభుత్వంపై సంవత్సరానికి రూ. 138.73 కోట్ల భారం పడనుంది. అయినప్పటికీ డీలర్లకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు కమీషన్ పెంపులో ప్రభుత్వం వెనుకాడలేదు. ఎంఎల్‌ఎస్ పాయింట్ల వద్ద సరైన తూకం వేసేలా వేబ్రిడ్జిలు ఏర్పాటు చేయనున్నట్లు, డీలర్ మరణిస్తే అంత్యక్రియల నిర్వహణకు గాను రూ. 10 వేలు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఒకే అంది. డీలర్‌షిప్ రెన్యువల్‌ను ఐదేళ్లకు పెంచింది. హైద్రాబాద్‌లో రేషన్ భవన్ నిర్మాణానికి భూమి కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయింది. దీంతో డీలర్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇవ్వడంతో బుధవారం జిల్లా కేంద్రాల్లో రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు నియోజకవర్గ కేంద్రాల్లో రేషన్ డీలర్లు సంబరాలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. స్వీట్లు పంపిణీ చేయనున్నారు. డీలర్ల గౌరవ వేతనం రూ. 30 వేలు ఇవ్వాలని రేషన్ డీలర్ల అసోసియేషన్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి నాగరాజు అన్నారు. తొమ్మిది సంవత్సరాల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ వేతనం చెల్లించే విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

నకిరేకల్, ఆగస్టు 09, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ భవన్‌లో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటన్నీయల్ ఆధ్వర్యంలో ఏ ముత్తమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు ఏ తిరుపతయ్య తాజేశ్వర్ మరియు గంగాధర్ వృద్దులకు బియ్యం పండ్లు బ్రెడ్డు నిత్యావసర వస్తువులు మరియు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి మన క్లబ్ అధ్యక్షులు వంటపాక సోమేశ్, డిస్ట్రిక్ కమిటిచైర్మన్ బి.కృష్ణ మూర్తి, ఎం.రామ్మోహన్‌రావు, డిస్ట్రిక్ కమిటి చైర్‌పర్సన్ మారడి చంద్రశేకర్‌శెట్టి, మెంబర్‌షిప్ కమిటి చైర్మన్ కందాల వెంకట్‌రెడ్డి మరియు సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసినారు.

## నూతన మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



అమ్మనబోలు గ్రామాన్ని చుట్టుప్రక్కల 14 గ్రామాలతో కలిపి నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సూరారం, తుర్కపల్లి, బాచుప్పల గ్రామాల ప్రజలు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ను కోరారు. బుధవారం నార్కట్‌పల్లిలోని ఆయన నివాసంలో చిరుమర్తిని కలిసి మండల ఏర్పాటు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మనబోలు మండల ఏర్పాటుకు బిఆర్ఎస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని, మరో రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి గారిని కలిసి తగిన ప్రకటన చేయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులదే - నూనె

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



ప్రజల కలలను సాకారం చేసి వారి ఆకాంక్షలను తీర్చాల్సిన బాధ్యత పాలకులదేనని ప్రజా పోరాట సమితి పిఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నార్కట్‌పల్లి మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మనబోలును మండలంగా ఏర్పాటు చేయడం సహజసిద్ధమైనదని, నాటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ 1984లో మండల వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటినుండే అమ్మనబోలు మండలాన్ని ఏర్పాటు చేయాలనే ఆకాంక్షత ఉంది. కాగా ప్రజలు ఈ విషయమై బలమైన కోరికతో ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌లు వాగ్దానం చేయడం హర్షణీయమే కానీ అడగందే అమ్మ కూడా అన్నం పెట్టదు అలాగే ప్రజలు కోరడం వారి అవసరం, పాలకులు ఇవ్వడం బాధ్యతగా చూడాలని ఆయన అన్నారు. ఇప్పటికే నకిరేకల్ నియోజకవర్గంలోని 5 మండలాలు ఇతర జిల్లాలకు తరలడంతో పాలనాపరంగా ఏర్పడిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉయ్యాల లింగస్వామి, అనంతుల శంకర్, చిట్లిమళ్ళ శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



న్యాయవాదులు తమ వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్ల నుండి బయట పడేందుకు క్రీడలు సహకరిస్తాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్యలు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలను బుధవారం ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. క్రీడా పోటీల్లో న్యాయవాదులు పాల్గొని ఆయా క్రీడాంశాల్లో తమ ప్రతిభను చూపి బహుమతులు గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవబత్తిని నాగార్జునరావు, సాధు శరత్ బాబు, సంయుక్త కార్యదర్శి సీతారామరాజు, జానీపాషా, దొడ్డి శ్రీధర్, చలం, నాగరాజు, హేమలత, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## గోడపత్రికలు ఆవిష్కరణ

నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడపత్రిలను బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జగదీష్ గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఓపెన్ స్కూల్ సేవలను ఉపయోగించుకోవాలని ఆయన పేరొ క్న్నారు. ప్రతి ఏటా ఓపెన్ స్కూల్ సేవలు విస్తృతమవుతున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, సహాయ కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు మిరాజుద్దీన్, సుబ్రహ్మణ్యం, మౌలానా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పర్వతాలు, గోవర్ధన్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణకు సహకరించాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



జాతీయ రహదారి 65లో బాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో వివిధ రోడ్ల విస్తరణ మరియు మౌళిక వసతుల కల్పనకు సహకరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన పార్లముంటు సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్. మల్కాపురం నుండి రామాపురం వరకు 150 కిలోమీటర్ల మేర 6 లేన్ల విస్తరణకు, పలు ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణాలకు సహకరించాలని కోరారు.

## అధికారుల నియామకం

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మమాత్మాగాంధి విశ్వవిద్యాలయం వివిధ విభాగాలలో అధికారుల నియామకం జరిగింది. క్యాంపస్‌లోని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో ఆచార్య బిజసరిత స్థానంలో నూతన బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా॥మిరియాల రమేశ్‌ను, కామర్స్ విభాగంలో పాలకమండలి సభ్యురాలు డా॥కౌతా శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ఈసి విభాగం అధిపతిగా ఏ.అవినాష్‌లను నియమిస్తూ రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. సహచర ఉపాధ్యాయుల నియామకం పట్ల కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ రోడ్డులో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో హుజూర్‌నగర్ వైపు నుండి కోదాడ వైపు వెళ్లుటకు అవ్వారు రాంబాయమ్మ(68) రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వచ్చిన లారీ రాంబాయమ్మను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. లారీ డ్రైవర్ పరారయ్యాడు. మృతురాలి కుమారుడు భూషయ్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ట్రాక్టర్ ఫల్టీ - వ్యక్తి మృతి

నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఫల్టీ కొట్టడంతో మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన పల్లా రవీందర్‌రెడ్డి(40) బుధవారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం ఖమ్మం జిల్లా రాజుపేట రెవిన్యూ పరిధిలో స్వంత వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దున్నుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఫల్టీ కొట్టడంతో రవీందర్‌రెడ్డి ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జరిగిన సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.

## జంగిర్ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి శుకూర్ తల్లి జంగిర్‌బి మృతి బాధాకరమని ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవరాం కొండమల్లేపల్లి పట్టణంలోని పాతవూరులో గల జంగిర్ బి గృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు రమావత్ దస్రూనాయక్, పసునూరి యుగేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గంధం సురేష్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు నజీర్ మౌలానా, బూడిద మల్లేష్, ఎండి అల్తాఫ్, సలామ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రజలందరూ ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో నార్కెట్‌పల్లి కామినేని హాస్పిటల్ సహకారంతో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్‌క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని క్రమం తప్పకుండా వైద్యులు సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. ఈమెగా హెల్త్ క్యాంపులో 150మందికి బిపి, షుగర్ కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో కొంతమందికి కంటి ఆపరేషన్ చేయాలని సూచించడంతో ఎంపిపి తన సొంత నిధులతో వారికి త్వరలో హైదరాబాద్‌లో కంటి ఆపరేషన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. పరీక్షలు నిర్వహించి అందరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ మెగా హెల్త్ క్యాంపు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు నరేష్, హర్ష, హరీష్, అజయ్, కృష్ణ, ఊట్కూరి సుమన్‌రెడ్డి, మంగ్యానాయక్, యాదయ్య, రామకృష్ణ, శంకర్, శివ, అంజి, ముత్యాలు, కృష్ణయ్య, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని భీక్యాతండా, కొమరబండ, నల్లబండగూడెం గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి కారణమైన సూక్ష్మాతి సూక్ష్మజీవి గాలి ద్వారా, కలుషితమైన మేత, నీరు ద్వారా పశువులకు వ్యాపిస్తుందని ఈ వ్యాధి సోకిన పశువుల నాలుక, నోటిలో ముక్కుపైన, కాలిగిట్టల మధ్య పొక్కులు వస్తాయని కొన్నిసార్లు పొదుగు వాపు వ్యాధి కలుగుతుందని తెలిపారు. నోటిలో పుండ్ల వలన మేత తినలేకపోవుట, నోటి నుండి రక్తంతో కూడిన చొంగ కారుట, కాళ్లలోని పుండ్ల వలన నడవలేకపోవుట వంటి లక్షణాలు కనబడతాయని పేర్కొన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం వలన ముక్కు, నోటి నుండి నీళ్ల కారుతూ వ్యాధి తీవ్రంగా ఉన్నప్పుడు పశువు చనిపోతుందని, కొన్నిసార్లు వ్యాధి నుండి కోలుకున్న కొన్ని పశువులు సాధారణ ఉష్ణోగ్రత తట్టుకోలేకపోవడం గమనించవచ్చని తెలిపారు. వ్యాధి రాకుండా పశు పోషకులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన నివారణ టీకాలు పశువులకు వేయించడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది విఎల్‌వోలు వెంకటేశ్వరరావు, అరుణ, సాయికృష్ణ, ఖాన్, శ్రీను, పాడి రైతులు, బిగణ, బోడా భీక్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి



కోదాడ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని మోదీ పార్లమెంట్‌లో కార్మిక వ్యతిరేక చట్టాలను ఆమోదింపజేయడాన్ని ఐఎన్‌టియుసి కోదాడ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు పార సీతయ్య ఖండించారు. బుధవారం పట్టణంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిలపక్ష నాయకులు, కార్మికులతో కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు తరలివెళ్తున్న సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడతూ గణనీయమైన లాభాలు సాధిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీ కరణ పేరుతో 100 శాతం పెట్టు బడులు ఉపసంహరించుకోవడమంటే కార్పోరేట్ శక్తులకు మద్దతు ఇవ్వడ మేనన్నారు. కార్మికుల రక్తతర్పణంతో అనేక త్యాగాలు చేసి పోరాడి సాధించుకునన కార్మిక చట్టాలను రద్దు చేయడం కార్మికుల హక్కులను కాలరాయడ మేనన్నారు. కార్మి కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసి డెంట్ బాల్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు యాకూబ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాలెబోయిన పుష్ప, ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, భీమిశెట్టి వెంకటేశ్వర్లు, బెలిదె అశోక్, మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితంగా సమస్యలు పరిష్కారం

నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త

పోరాట ఫలితంగానే చౌకధరల దుకాణాల డీలర్ల సమస్యలు పరిష్కార మయ్యాయని మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరికెల రమేష్, నాయ కులు గురవయ్య, పప్పుల లక్ష్మీనర్స య్య, సభ్యులు అన్నారు. ముఖ్యంగా రూ. 500 కమీషన్ పెంపుతో ప్రయోజనం కలుగుతుందన్నారు. నెల వారీగా కమీషన్ చెల్లించాలని కోరారు. 13 డిమాండ్లు పరిష్కారానికి ప్రభు త్వం అ ంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పలు గ్రామాల్లో డీలర్లు స్వీట్లు పంపిణీ చేశారు.

## ఓపెన్ స్కూల్ చదువు మానేసిన వారికి వరం లాంటిది

కోదాడ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త



చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ వరంలాంటిదని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ స్కూల్ కన్వీనర్ జగదీష్ అన్నారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గల ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతతి, ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకునేందుకు ఓపెన్ స్కూల్ వరంలాంటి దన్నారు. ఇట్టి అవకాశాన్ని చదువు మధ్యలో మానేసిన అభ్యా సకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుని ఓపెన్ స్కూల్ విద్యను చదువు మధ్యలో మానేసిన వారికి వివరించా లన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సి ంహ రావు, రాజారావు, రామకృష్ణ, సరిత, పద్మావతి, పాండురంగాచారి, పూర్ణచందర్‌రావు, శ్రీనివాస్, భిక్షం, భవాని తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త

గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నల్ల గొండ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గుండు నాగేశ్వరరావు అన్నారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేస్తుంద న్నారు. తెలుగుదేశం హయాంలోనే ఎన్నో ఎత్తిపోతల పథకాలను నిర్మించి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకం తో పదవిని ఇచ్చినందున అందరినీ కలుపుకుపోతూ పార్టీ బలో పేతానికి కృషి చేస్తానన్నారు. పదవి ఇచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాగేశ్వరరావు ఎన్నిక పట్ల పలువురు మండల టిడిపి నాయకులు హర్షం ప్రకటించారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మునగాల, ఆగస్టు 9 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 35 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచ నీయన్నారు. గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మికులను పంచాయితీయ కార్య దర్శులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు పీఎఫ్. ఈఎస్ఐ. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే జెఎసి నాయకులతో చర్చించి సమ్మె విరమణకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బండారు గురవమ్మ, మామిడి వెంకన్న, వసరం, భిక్షం, గోపయ్య, వెంకటేశ్వర్లు, ముత్యాలు, రమణ, రేణుక, ఎల్లమ్మ, మంగమ్మ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## గృహలక్ష్మి ధరఖాస్తు గడువు పెంచాలి

నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త



గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తులు చేసుకునేందుకు గడువును ఈ నెల 30 వరకు పెంచాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో బుధ వారం జరిగిన సిపిఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ కార్యాలయాల్లో దృవీకరణ పత్రాలు తీసుకోవాల్సి ఉన్నందున గడువును పెంచాలన్నారు. కనీసం 15 రోజులు గడువు లేకపోతే ధరఖాస్తు చేసుకోవడం సాధ్యపడుతుందా అని ప్రశ్నించారు. అర్హులైన వారికి కొత్తగా ఆసరా, వితంతు, వృద్దాప్య పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేఖ తిరపయ్య, వెంకన్న, పిచ్చయ్య, సంజీవరావు, శ్రీకాంత్, వెంకన్న, వీరస్వామి, సైదులు, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రికలు ఆవిష్కరణ

మునగాల, ఆగస్టు 9 ప్రభాతవార్త



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ గోడపత్రిలను బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జగదీష్ గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం మాట్లా డారు. ఓపెన్ స్కూల్ సేవలను ఉపయోగించుకోవాలని ఆయన పేరొ ్క న్నారు. ప్రతి ఏటా ఓపెన్ స్కూల్ సేవలు విస్తృతమవుతున్నందున సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు, ఫాతిమాబేగం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంలో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మునగాల, ఆగస్టు 9 ప్రభాతవార్త

గృహలక్ష్మి పథకంలో కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి కోల ఆంజ నేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులు పేద కుటుంబంలో ఉన్నారని, ఎంతో మందికి ఇల్లు కట్టిన వారు సొ ంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు చాలా ఉన్నాయని, వారిని ప్రభుత్వం గుర్తించి వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అదే విధంగా ధరఖాస్తులు చేసుకునేందుకు గడువును పెంచాలన్నారు.

## ప్రారంభమైన గృహలక్ష్మి పథక ధరఖాస్తుల స్వీకరణ

### తొలి రోజు 106 ధరఖాస్తులు

అనంతగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా ధరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి ధరఖాస్తులను స్వీకరించారు. మొదటి రోజు బుధవారం పథకానికి సంబంధించి 106 ధరఖాస్తులు వచ్చినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. ధరఖాస్తులు చేసుకునేందుకు నేడు కూడా గడువు ఉండడంతో మరిన్ని ధరఖాస్తులు పెరిగే అవకాశం ఉందని రెవిన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

# నూతన గ్రామపంచాయితీగా డిఎం కుంట

## సిఎం కెసిఆర్, ఎంఎల్ఏ రవీంద్రకుమార్ చిత్రపటానికి పాలాభిషేకం

## హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్న గ్రామస్థులు

కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట్ల గ్రామపంచాయితీ పరిధిలోని డిఎం కుంట నూతన గ్రామపంచాయితీగా ప్రకటించడంతో బుధవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ ఆధ్వర్యంలో డిఎం కుంట గ్రామవాసులు సిఎం కెసిఆర్, ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచుకుని, బాణాసంచాలు పేల్చుతూ సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా దస్రూనాయక్ మాట్లాడుతూ ఎన్నో రోజుల నుంచి కంటున్న కలలు ఎంఎల్ఏ రవీంద్రకుమార్ కృషితో గ్రామస్తుల కలను నూతన గ్రామపంచాయితీగా నెరవేరిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తండాలను, పల్లెలను గ్రామపంచాయితీలుగా ఏర్పాటుచేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఎంఎల్ఏ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో మండలం అభివృద్ధికి అహర్నిషలు పాటుపడుతూ తండాలను, పల్లెలను గ్రామపంచాయితీలుగా ఏర్పాటుకు కృషి చేసిన ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌కు గ్రామ ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఏ రవీంద్రకుమార్ భారీ మెజారిటీతో గెలిపించు కుంటామన్నారు. ఈకార్యక్రమంలో బచ్చమోని ఇద్దయ్య, గ్యార యాదయ్య, కొరే ప్రభాకర్,గ్యార వెంకటయ్య, అందుగుల ముత్యాలు, పేర్ల సురేష్, రామకృష్ణ, హరికృష్ణ, వెంకటేష్, అందుగుల జానయ్య, అందుగుల నాగరాజు, అందుగుల వెంకటయ్య పాల్గొన్నారు.



## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల వెల్లువ

### తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు

కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

సొంత స్థలం ఉండి కొత్త ఇల్లు కట్టుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం కింద సర్కారు రూ.3లక్షల సాయం కింద మంజూరు చేయాలని ఆదేశించడంతో మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు దరఖాస్తు చేసేందుకు మండల కేంద్రానికి పెద్దఎత్తున తరలివచ్చారు. జిరాక్స్ సెంటర్లు, మీసేవా కేంద్రాల వద్ద బారులు తీరారు. సొంత స్థలం ఉండి ఇళ్లులేని అర్హులైన నిరుపేదలకు సిఎం కెసిఆర్ రూ.3లక్షలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించడంపై మహిళలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహశీల్దార్ ప్రశాంత్ మాట్లాడుతూ గృహలక్ష్మీ దరఖాస్తుల స్వీకరణ కోసం తహశీల్దార్ కార్యాలయంలో మూడు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం 302 గృహలక్ష్మీకి దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 341 దరఖాస్తులు వచ్చాయని గడువు మరో రెండు రోజులుండటంతో వీటి సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని రెవిన్యూ అధికారులు అంటున్నారు.



## గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ప్రియ సిమెంట్ పరిశ్రమల ముందు ధర్నా

మేళ్లచెరువు ఆగస్ట్ 9 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలో గల రెయిన్ ఇండస్ట్రీయస్, ప్రియా సిమెంట్ పరి శ్రమల ముందు బుధవారం గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రామాపురం సర్పంచ్ మైలా మల్లికార్జున్‌రావు సారథ్యంలో పరిశ్రమ గేటు ముందు అడ్డంగా ట్రాక్టర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలోని లారీలు బయటకు రాకుండా నిలుపుదల చేశారు. రామాపురం, రేవూరు, కప్పలకుంటతండా గ్రామాలలో సిఎస్ఆర్ నిధులతో గ్రామాలలో పుర వీధులకు రోడ్లు, మురికి కాలువల నిర్మాణములు, అభివృద్ధి కార్య క్రమాలు హామీ ఇచ్చి చేయడం లేదని అందుకే ట్రాక్టర్లను గేటు ముందు పెట్టి రాకపోకలు బంద్ చేశామని రామాపురం సర పంచ్ తెలిపారు.

**పరిశ్రమల అధికారుల వివరణ..**

జనరల్ మేనేజర్ గుర్రప్ప మాట్లాడుతూ ప్రతి సంవత్స రం గ్రామాల అభివృద్ధికి అనేక విధాలుగా సహకరిస్తున్నా మని రామాపురం గ్రామంలో పెద్దస్థాయిలో హాస్పటల్ నిర్మాణం చేసి వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఉచిత వైద్యం, ఉచిత మందులు అందజేస్తున్నామని, ప్రతిరోజు వందలాది మంది ప్రజలకు రాత్రింబవళ్లు వైద్య సే వలందిస్తున్నా మని తెలిపారు. నేడు గ్రామాలఅ భివృద్ధికి ఇంకా సహకరించాలని రామాపురం గ్రామసర్పంచ్ కోరు తున్నారని, సర్పంచ్ కోరు విషయాలను వెంటనే హెడ్ ఆఫీస్‌కు తెలియజేశామని, పరిశ్రమ యజమానుల అనుమ తి రాగానే గ్రామాల అభివృద్ధికి ఇంకా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ట్రాక్టర్లను గేటుకు అడ్డంగా ఏరా ్పటు చేసి రాకపోకలు నిలుపుదల చేయడం చట్ట వ్యతిరేకమని జిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం,రేవూరు, కప్పలకుంటతండా ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.




## సీనియర్ కళాకారులు

## కర్తానందంకు ఘన సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

గరిడేపల్లి మండలంకు చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు, బలగం సినిమా ఫేం నటుడు గండమళ్ల కర్తానందంను బుధ వారం పట్టణంలోని ప్రజాభవన్‌లో స ్పందన నాట్య కళామండలి, సప్తస్వర నాట్యకళామండలి అధ్య క్షులు కొట్టు లక్ష్మినారాయణబాబు, కంబాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగస్థల కళాకారునిగా, జబర్దస్త్ కమెడియన్, సినీ ఆర్టిస్ట్‌గా తెలుగు ప్రజలహృదయాలను గెలుచుకున్న గొప్ప నటుడు కర్తానందం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గుర్రాల వెంకటేశ్వర్లు, అంక వీరయ్య, రెమిడాల విజయ్, రామినేని కృష్ణయ్య, కుక్కడపు సైదులు, శ్రీనివాస్, ఉల్లెందు వెంకన్న,కళాకారులు పాల్గొన్నారు.



## మఠంపల్లి తహసిల్దార్‌గా

## దేవదాస్ బాధ్యతల స్వీకరణ

**మఠంపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త** మఠంపల్లి మండల నూతన తహసిల్దార్‌గా దేవదాసు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నల్లగొండ జిల్లా చందంపేట మండలం తహసిల్దార్‌గా ఉండి బదిలీపై మఠంపల్లికి వచ్చారు. మఠంపల్లి తహసిల్దార్‌గా పని చేసిన సాయిగౌడ్ కోదాడ తహసిల్దార్‌గా బదిలీపై వెళ్లారు. తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన దేవదాస్‌కు కార్యాలయ సిబ్బంది పలు వురు శుభాకాంక్షలు తెలిపారు.

## క్రాంతి కుమార్‌కు నివాళులు అర్పించిన

## కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఇటీవలి మృతి చెందిన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన బత్తుల కిరణ్ కుమార్ దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయ కులు వేదాస్ శ్రీధర్ మరియు వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు.

## ఘనంగా సినీ నటుడు

## మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో హీరో మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ రియల్ మహర్షి మహేష్‌బాబు, మహేష్‌బాబు సినిమాల్లోనే కాదు రియల్ లైఫ్‌లోను సూపర్‌స్టార్. తన సంపాదనలో 30శాతం ఎంబి ఫౌండేషన్‌కు విరాళంగా ఇస్తున్నారని, ఇప్పటి వరకు సుమారు 1058 మంది చిన్నారులకు ప్రాణం పోసి ఆ కుటుంబాలకు నిజంగా దేవుడయ్యాడని, ఈ మధ్యనే హిల్ ఏ చైల్డ్ ఫౌండేషన్ సహకారంతోచిన్న పిల్లలకు మరిన్ని ఉచిత సేవలు చేయడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్‌అభిమాన సంఘం అధ్యక్షులు నన్నెపంగ ఇళయరాజా, శ్రీను, హరీష్, నాగరాజు, అభిషేక్, రామకృష్ణ, వినయ్,సీతారాములు, మహేష్, ఇమ్మానియేల్, శివ, రాజేష్, సందీప్, గోపి, అభిలాష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి

## చెక్కులు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నల్లగొండ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సర్పంచ్ మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఆపన్నహస్తంలా ఆదుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అరుకుటి మహేష్, నాగునని రాజశేఖర్, మల్లారపు నరేష్, గడ్డం అజయ్, నాయిని సాయికృష్ణ, బుర్ర భూమాగౌడ్, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎన్ఆర్ బర్త్ డే వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చీటి నర్సింగరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండేపల్లిలో వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీటి నర్సింగరావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ వెతికి

## అప్పగించిన పట్టణ సిఐ

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

మొబైల్ ఫోన్ పోగొట్టు కున్న బాధితులకు నూతన టెక్నాలజీ సాయంతో వాటిని వెతికించి పట్టణ సిఐ కరుణాకర్ అప్పగించారు. వేముల వాడ పట్టణానికి చెందిన ముద్రకోల లక్ష్మి తన జియో ఫోన్, చందుర్తికి చెందిన అన్నాడి దినేష్ వివో ఫోన్ పోగొట్టుకున్నట్లు దర ఖాస్తు ఇవ్వగా, సిఈఐఆర్‌లో వారి వివరాలు నమోదు చేసి ఫోన్లను రికవరీ చేసి బాధితులకు బుధవారం సిఐ చేతుల మీదుగా ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎవరైనా స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకొని సిఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం



నల్లగొండటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

కేంద్ర కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడు కుందామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఐయన్‌టియుసి జిల్లా అ ధ్యక్షులు అంబటి సోమన్నలు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధ వారం నల్లగొండ జి ల్లా కలెక్టరేట్ ముందు మహా పడావో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత ్వంలోని కార్పోరేట్ అనుకూ కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. జాతీయ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పోరేట్లకు అమ్మేస్తుందన్నారు. డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచారని విమర్శిం చారు. నిరుద్యోగం, ఆధిక ధరలు, ఆకలి అస మానతలు, ఆరోగ్య సంరక్షణ లాంటి ప్రాధమిక సమస్యలు పట్టించుకోకపోగాఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను అమలు చేస్తుందన్నారు. అనేక మంది త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్‌లో చట్టం తెచి ్చందని తెలిపారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఏఐటియు సి జిల్లా నాయకులు తన్నీరు యాదయ్య లు మాట్లాడుతూ స్వాతం త్రం అనంతరం దేశ ప్రజా నీకం ఎంతో శ్రమించి అభివృద్ధి చేసుకున్న ప్రభుత్వ రంగ మౌలిక వసతులు, సహజ వనరులను కార్పోరేట్లు లూటీ చేసే విధాన నిర్ణయాలను కేం ద్రం అమలు చేస్తుందన్నారు. వ్యూహా త్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగసంస్థలలో వందశాతం వాటాలు తెగనమ్ము తుందన్నారు. జాతీయ రహ దారులు, రైలు, విద్యుత్ స్టేషన్లు, ట్రాన్స్ మిషన్లు, సహజ వాయువులు, పైప్‌లైన్లు, బొగ్గు గనులు, టెలికాం, విమానా శ్రయాలు, ఓడ రేవులు, ఎఫ్‌ఐ గోడౌన్లు, క్రీడా మైదానాలు సహా ప్రజల ఆస్తులన్నింటిని కార్పోరేట్లను అమ్మేస్తుంద న్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీమ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, అద్దంకి నర్సింహ, బీమాగాని గణేష్, పోలె సత్యనారాయణ, విజయలక్ష్మి, యాదనంద్, సైదాచారి, నాయకులు వెంకటేశ్వర్లు, ఎండి.సహిద్, సాగర్ల యాదయ్య, పేర్ల సంజీవ, నర్సింహ, హనీఫ్, మారయ్య సుందరయ ్య, సాంబయ్య, వినోద్‌కుమార్‌విజయ్, చంద్రయ్య, అరుణ, కళావతి పాల్గొన్నారు.




## బతుకమ్మలతో ఎఎన్‌ఎంల నిరసన

నల్లగొండ అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త




రెండవ ఎఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఎఎన్‌ఎంలను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం భాదాకరమన్నారు. రెండవ ఎఎన్‌ఎంల భాదలు రాష్ట్ర ముఖ్యమంత్రి అర్థం చేసుకుని వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఎఎన్‌ఎంల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంల సంఘం జిల్లా నాయకులు అరుణ, సరళ, నాగమణి, వస ంత, ఉమారాణి, శోభారాణి, లలిత, పార్వతి, రత్నకుమారి, పుష్ప, చంద్రకళ, అండమ్మ, గీత, అండాలు, మంజుల, సరిత, సాలమ్మ, కృపా, అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పారిశుద్ద్యం కోసం

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఇటీవలి గ్రామ పంచాయితీ సిబ్బంది తమ వేతనాలు మరియు ఉద్యోగ భద్రత కొరకు రాష్ట్రవ్యాప్త నిర్వధిక సమ్మెలో పాల్గొంటున్న విషయం అదరికీ విదితమే.అయితే వారి సమ్మెకారణంగా గ్రామంలో పారిశుద్ద్యం పనులు ఎక్కడిక్కడే నిలిచిపోవడంతో చలించిన గ్రామస్థుడు తన సొంత ఖర్చులతో పారిశుద్ద్య పనులను చేయించారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ గ్రామంలోని ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి బాధ్యతాయుత పౌరునిగా ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి గ్రామంలో చెత్తను సేకరింపచేసి డంపింగ్ యార్డుకు తరలించారు.శ్రీనివాస్ చేసిన పనికి అందరూ ఆయనకు అభినందనలు తెలిపారు.పాలకులు వస్తారు ఏదో చేసానతరు కాదు మన సమస్యలను మనమే పరిష్కరించుకునే దిశగా కూడా ప్రయత్నాలు చేయాలని, కానీ పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కూడా అని స్థానికులు అన్నారు.కార్యక్రమంలో దండు శంకర్, మేడి యల్లయ్య, లింగాల అనిల్, పట్ల రాంబాబు, మేడి దేవి కుమార్, మేడి ప్రసాద్, మేడి లోకేష్, తదితరులు ఉన్నారు.గ్రామస్థులు కూడా పారిశుద్ధ్యాన్ని పాటించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ సెలక్షన్స్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

హైద్రాబాద్‌లో ఆగస్టు 18 నుండి 22 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ సెలక్షన్స్ 2023 24లో పాల్గొనుటకు గాను జిల్లా జట్ల ఎంపిక తేది 11.08.2023 నల్లగొండలో ఈ దిగువ తెలిపిన క్రీడాంశములో నిర్వహించబడును. 1. అథ్లెటిక్స్, 2. బాస్కెట్‌బాల్, 3, బ్యాడ్మింటన్, 4. క్రికెట్, 5, చెస్, 6 క్యారమ్స్, 7. ఫుట్‌బాల్ (పురుషులు), 8.హాకీ, 9. కబడ్డీ, 10 లాన్ టెన్నిస్, 11. పవర్ లిఫ్టింగ్, 12.స్విమ్మింగ్, 13. టేబుల్ టెన్నిస్, 14. వాలిబాల్, 15, వెయిట్ లిఫ్టింగ్, 16. రెస్లింగ్ (పురుషులు), 17. బెస్ట్ ఫిసిక్ (పురుషులు) కావున వివిధ తెలంగాణ ప్రభుత్వ శాఖలతో పని చేయుచున్న ఆసక్తి కలిగిన పర్మనెంట్ మినిస్టీరియల్ ఉద్యోగులు మాత్రమే సర్వీసెస్ సర్టిఫికేట్ లేదా ఇటీవల తీసిన ఐడెంటిటి కార్డ్‌తో తేది 11.08.2023 ఉదయం 10.30 గంటలకు మేకల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియం, గొల్లగూడ, నల్లగొండలో హాజరు కావలసిందిగా తెలియపరచమైనది.

# గృహలక్ష్మి కోసం తప్పని తిప్పలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

గత 10 సంవత్సరాలనుండి నిరుపేద ఇల్లులేని ప్రజలు ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చే గృహలక్ష్మి పథకానికి కేవలం మూడు రోజుల గడువు ఇవ్వడం చాలా అన్యాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉష య్య , అక్కెనపల్లి సర్పంచ్ మాదాసు శంకరయ్యలు అన్నారు.బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ తక్కువ సమయం ఉండటంతో కావలసిన ధృవపత్రాలను పొందడానికి ప్రజలు ఉరుకులు, పరుగులు తీస్తూ వారికి ఇక్కట్లు మిగులుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కుల ఆదాయ ధృవ పత్రాలతో సహ రేషన్ కార్డు కావాలి అనడంతో మరింత ఇబ్బందులకు గురవతున్నారని, కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో నిరుపేదలు దరఖాస్తు చేసుకోలేక పోతున్నామని వాపోతున్నారని అన్నారు.ప్రభుత్వం గడువును వెంటనే పొడిగించడంతో పాటు రేషన్ కార్డు తప్పనిసరి అనే షరతును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.మీసేవ కేంద్రాలలో రదీనద ఎక్కువవడంతో ధృవపత్రాల జారీలో జాప్యం జరుగుతందని దర ఖాస్తులకు కూడా ఆలస్యం అవుతుందని అన్నారు.ప్రభుత్వం వెంటనే గడువు పెంచాలని లేదంటే ఆందోళణ చేపడతామని, ఎన్నికల కనికట్టును మానుకొని లబ్దిదారులకు మేలు చేకూర్చేవిధంగా పనిచేయాలని డిమాండ్ చేశారు.

## పాల్వాయిని గుడిపల్లి మండంలో కలపాలని నినాదాలు

**గుర్రంపోడ్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామాన్ని కొత్తగా ఏర్పాటు కానున్న గుడిపల్లి మండలంలో కలపాలని గ్రామ ప్రజాప్రతినిధులు బుధవారం నినాదాలు చేశారు. గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామం నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల ఎలాంటి చిన్న పనులు చేసుకోవలన్న ఇబ్బందికరంగా ఉంటుందని పాల్వాయి గ్రామ ప్రజలు వాపోయారు. అదే గుడిపల్లి కొత్తగా ఏర్పడుతున్న మండలం పాల్వాయి గ్రామానికి సుమారు 5 కిలోమీటర్లు దూరంలో ఉన్నందున గ్రామ ప్రజలు గుడిపల్లి మండలంలో పాల్వాయి గ్రామాన్ని కలపాలని పాల్వాయి గ్రామంలో టెంటు వేసి ధర్నా చేశారు. ఇంతకుముందు కొత్త మండలాలు ఏర్పడిన సమయంలో కొండమల్లేపల్లి పాల్వాయి గ్రామం నుండి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉంది అందలోనే కలుపుతారు అనే ఆలోచనలో గ్రామ ప్రజలు ఉన్నారు కానీ అది జరగలేదు. ఇప్పుడైనా ప్రజా ప్రతినిధులు మేలుకొని పాల్వాయి గ్రామానికి అందుబాటులో ఉన్న నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండలంలో పాల్వాయి గ్రామాన్ని కలపాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# మతిస్థిమితంలేని మహిళ మృతి


చింతపల్లి,9ఆగష్టు,ప్రభాతవార్త:



కొర్ర రాంసింగ్ తండాకు చెందిన రమావత్ కవిత(45)కు మతి స్థిమితం సరిగా లేదు. అప్పుడుప్పుడూ ఇంట్లో ఎవరకీ చెప్పకుండా వెళ్లిపోతూ ఉంటుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం సుమారు 8-9 గంటల ప్రాంతంలో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకి లభ్యంకాలేదం. కాగా బుధవారం మధ్యాహ్నం దండాకు ఎదురుగా ఉన్నవాగు దగ్గర చెక్ డ్యాంపైభాగంలో కవిత మృత దేహం కనిపించింది.దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు రమావత్ బాసునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో మాజి సైనికుడికి సన్మానం

చింతపల్లి,9ఆగష్టు,ప్రభాతవార్త:



ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరా మిట్టి, మేరా దేశ్ పేరుతో ఆగస్టు 9నుండి 30వ తేదీవరకు దేశవ్యాప్తంగా భారతీయ జనతా కేంద్రపార్టీ వివిద కార్యక్రమాలను రూపకల్పన చేయడం జరిగింది. అందులోభాగంగా బుధావరం మాజి ఆర్మీ జవాన్‌లను వారి కుటంబాలను చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో మాజి సైనికులు తేరేటిపల్ల లక్ష్మయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలోప్రోగ్రాం ఇన్చార్జ్ సముద్రాల నగేష్, వేన్నం, శేఖర్, స్థానిక బూత్ అధ్యక్షులు మోరా వెంకటరమణ, రాపర్తి సతీష్, అక్కోజి ,కొప్పుల మహేష్‌గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సంక్షేమానికి కృషి :ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, ఆగస్టు 09, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రేషన్ డీలర్ల కృతజ్ఞత సభకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై సిఎం కెసిఆర్ చిత్రపటానికి నియోజకవర్గ స్థాయి రేషన్ డీలర్స్ అసోసియేషన్ తరుపున పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ డీలర్లకు, క్వి.రూ 70ల నుండి రూ. 140 కమీషన్ పెంచిందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సొంతంగా 91లక్షల మంది పేదలకు ఆహారధాన్యాల సరఫరా చేస్తుందన్నారు. పేదల సంక్షేమం, రేషన్ డీలర్ల సంక్షేమంలో తిరుగులేని రాష్ట్రంగా మన తెలంగాణ ఉన్నది. కరోనాతో చనిపోయిన 100 డీలర్ల వారసులకు ఆహార ధాన్యాల సరఫరా అందిస్తుందన్నారు.



# 63వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న దైద రవీందర్

*నకిరేకల్, ఆగస్టు 09, ప్రభాతవార్త:*
బుధవారం యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిది కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, ఎన్ఎస్‌యుఐ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి అల్లి అంజన్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్‌పార్టీ మైనార్టీనాయకులు రియాజ్ ఖాన్, యండి యూసుఫ్, టిపిసిసి సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ అబ్దుల్ మజీద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండారు ఆనంద్, యర్కల్ లక్ష్మణ్ గౌడ్, కాపుగంటి నరేష్, నవీన్, గోకారం చంద్రశేఖర్, ఉపేందర్ నర్సింగ్, సైదులు, ఇంద్రకంటి గణేష్, రాము యాదవ్, లింగస్వామి, శ్రీకాంత్, చంద్రశేఖర్, మధు, మేడిశివ, యూత్‌కాంగ్రెస్ నాయకులు మాచర్ల శేఖర్, పెరుమాళ్ళ నరేష్, పాలడుగు నవీన్, బండెల యాదగిరి, మాదగోని సాయి, తేజ, సాయి కుమార్, యశ్వంత్, సతీష్, యాదగిరి, రాజు, రమేష్, విజయ్, రవి, సైదులు, గణేష్, ప్రశాంత్, ప్రవీణ్ యూత్ నాయకులు శివాజీ, నరేష్, మహేష్, వినయ్, వేణు, శివ, గణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తు గడువు పెంచాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త*
సొంతింటి కల నెరవేరాలనే కోరిక ఉన్న పేదలకు, ఇళ్ళు లేని వారికి గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోడానికి అవకాశం ఇచ్చినట్టే ఇచ్చి కొర్రీలు పెట్టే ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని మండల వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి దరఖాసునత గడువు 10 తేదిలోపు అంటే కేవలం మూడు రోజులు మాత్రమే ఇవ్వటంతో ఆశావహులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దరఖాసునత చేసుకోడానికి కావలసిన ధృవపత్రాలు పొందడానికి సమయం పడుతుందని, మరకొన్ని గ్రామాల్లో వారికి ఇప్పటివరకు ఇంకా సమాచారమే లేదని ఇటువంటి సమయంలో నేటితో గడువు ముగియనుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేసి గడువును నెలాఖరువరకు పెంచాలని డిమాండ్ చేశారు.అదే విధంగా గ్రామాలలో చాలావరకు గృహిణీలపేరున ఇండ్ల స్థలాలు లేవని, దళితులకు పేదలకు వారసత్వంగా వచ్చిన స్థలాలు మాత్రమే ఉన్నాయని, మరికొందరికి గతంలో ప్రభుత్వం జారీ చేసిన స్థలాలలో చిన్నపాటి నిర్మాణాలు చేసుకుని జీవిస్తున్నారని వారికి సరైన దస్తావేజులు కూడా లేవని మరి ఇటువంటి వారు ఇంటి స్థలం దస్తావేజులు లేని వారికి కూడా అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.లబ్దిదారుల ఎంపిక గ్రామపంచాయితీల ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకం అమలు చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు గాలి నర్సింహ్మా, కొప్పు శ్రవణ్, దండు రవి, అశోక్ , శివ తదితరులు పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకులు అందజేత

*చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని 10వ వార్డుకు చెందిన దాసరి శ్రీను కాలు ఇన్ఫెక్షన్ అయి చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇమ్మడి కృష్ణమూర్తి సత్యసాయి సేవా సమితి సభ్యులు మేడిశెట్టి అంజయ్య, మేడిశెట్టి జాన్సీ, వ దనా నాగలక్ష్మి, బిఆర్ఎస్ నాయ కులు సిలివేరు శేఖర్‌ల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ కమిటీ చైర్మన్ దాసరి నరసింహ, గండమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్య సంజీవిని

*నార్కట్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త*
ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి ఆరోగ్య సంజీవని అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పరికిండ్ల స్వామికి రూ.42 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసి మాట్లాడారు.నియోజకవర్గంలోని ఎంతో మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కేసీఆర్ అందరి ఇంటి పెద్ద కొడుకుగా ఆదుకున్నారని, ఆయనను మళ్ళీ తెలంగాణ ప్రజలు ఆదరించి మరిన్నట్ట సంక్షేమ పథకాలను పొందాలని, దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణను నిలిపేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బలపరచాలని ఆయన కోరారు.





# లారీ, డిసిఎం ఢీ ఒకరు మృతి

*కేతేపల్లి, ఆగస్టు09, ప్రభాతవార్త:*





బుధవారం సుమారు 1 గంటలకు మృతుడు అయిన హౌగి హన్మంత్ పట్నా, తండ్రి హన్మంత పట్న, వయసు 39, కులం: లింగాయత్, వృత్తి: డిసిఎం డ్రైవర్ మరియు ఓనర్ నెం. డిఎన్.09.ఎన్.9557, నివాసం: కావల్‌గాన్ గ్రామము, డెంగుతారు మండలం, నాందెడ్ జిల్లా, మహారాష్ట్రం లను వ్యక్తి విజయవాడ నుండి బయలుదేరి హైద్రాబాద్ ఎల్లుతుండగా మార్గమధ్యలో సుమారు 5 గంటల ప్రాంతంలో కేతేపల్లి గ్రామం చేరుకోగానే అదే సమయంలో ముందుకు వెళ్తున్న ఏపి 16 టిఈ 6772 నెంబరు గల లారీ డ్రైవర్ తన లారికి ఎటువంటి సిగ్నల్స్ ఇవ్వకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా హైవే మీద కుడి వైపుకు సడన్‌గా ఆపగా, అట్టి డిసిఎం డ్రైవర్ ఆయిన మృతుడు లారికి వెనుకవైపు బలంగా ఢీకొట్టగా తలకు, కాళ్ళకు గాయం మరియు ఇతర చోట్ల బలమైన గాయాలు అయి అక్కడిక్కడే చనిపోయాడు. హన్మంత్ రాచప్ప పట్నె తండ్రి రాచప్పపట్నె వయస్సు 37, కులం లింగాయక్, వృత్తి: వ్యాపారం, మృతుడికి వరుసకు తమ్ముడు అయితడని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# కిషన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

*చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త*
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన మండల బిజెపి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు పడక గదులు పేదలకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన విషయంపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ పట్టణానికి హాజరవుతున్నారన్నారు. బిజెపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రూరల్ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, పావని, వనజ, వాసుదేవులు, పల్లె వెంకన్న చికిలంమెట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితునికి ఆర్థిక సహాయం చేసిన బచ్చుపల్లి గంగాధర్‌రావు

*నకిరేకల్, ఆగస్టు 09, ప్రభాతవార్త:*



నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పెద్ది వెంకటేశ్వర్లు గౌడ్ కులవృత్తిలోభాగంగా తాటిచెట్టు ఎక్కుతు ప్రమాదవశాత్తు క్రిందపడి గాయపడగా వారింటికి నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత అండ్ బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు బాధితునికి రూ. 6వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బిజిఆర్ మాటా డుతూ వెంకటేశ్వర్లు కుటుంబానికి ఏ అవసరం ఉన్న పెద్దకొడుకుగా నేను ఆదు కుంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బెజవాడ లక్ష్మినారాయణ, కోటగిరి రాధాకృష్ణ, పుట్టరాజు, పందిసాగర్, కొప్పు సందీప్, కొండ కోటేష్ మరియు బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

# అసహాయుల జీవితాల్లో ఆసరా ఒక ఉషోదయం : ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట, ఆగస్టు9 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ అందిస్తున్న ఆసరా సాయం అసహాయుల జీవితాల్లో ఒక ఉషోదయమని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండలంలోని సర్నేనిగూడెంలో 40లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ది పనులను, అలాగే సిరిపురంలో 75లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ది పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న, అభివృద్ది పనులను చేపట్టడంలో ముందున్న ఘనత ముఖ్యమంత్రి కే.సీ.ఆర్‌దేనని, దేశంలోనే అత్యధిక పెన్షన్ ఒక్క తెలంగాణ రాష్ట్రమేనని, ఇంకా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. దేశానికే స్ఫూర్తినిచ్చే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా తెలంగాణ దళితబంధుతో దళిత సాధికారత కోసం నిర్విరామంగా కే.సీ.ఆర్ కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుభీమా, మన ఊరు-మన ప్రణాళిక, అమ్మఒడి, కే.సీ.ఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి, కంటి వెలుగు, తెలంగాణ హెల్త్‌ప్రొఫైల్, గ్రామజ్యోతి, చేనేతలక్ష్మి, గొర్రెల పంపిణీ, చేనేతమిత్ర, నేతన్నభీమా లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే వైద్య రంగంలో



అనూహ్యమైన పురోగతిని రాష్ట్రం సాధించిందని, గడపగడపకు సంక్షేమ ఫలాలు అందిస్తు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన దార్శనిక పాలకుడు కే.సీ.ఆరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ.టి.సి పున్న లక్ష్మీజగన్‌మోహన్, ఎం.పి.పి జ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ సంధ్యాల భిక్షంరెడ్డి, సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, ధర్నె రాణి, ఎం.పి.టీ.సిలు పున్న రమేష్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ముగ్గురికి ... పోలీస్ కొలువులే..

– ఒకప్పుడు వ్యవసాయ కూలీ కుటుంబం,
ఇప్పుడు ప్రభుత్వ కొలువుల కుటుంబం
– కలలు కన్నాము, శ్రమించాం, చివరవకు సాధించగలిగాం అంటున్న అన్నదమ్ములు,
– ఈ విజయానికి కారణం మా తల్లిదండ్రుల శ్రమే



గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (సివిల్ పోలీస్ కానిస్టేబుల్)



గంగిరెడ్డి గోవిందరెడ్డి (ఏఆర్ ఎస్ఐ)



గంగిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి (సివిల్ ఎస్ఐ)

చింతలపాలెం ఆగస్ట్ 9 (ప్రభాతవార్త) : కలలు కనండి, వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడండి అన్నటువంటి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను నిజం చేశారు ఆ ముగ్గురు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని రుజువు చేశారు. సామాన్య రైతు కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు పోలీస్ కొలువులు సాధించారు. వారే చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గోవిందరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఈ నేపథ్యంలో ఈ ముగ్గురి సక్సెస్ స్టోరీ.. ఒకే కుటుంబం నుండి పోలీస్ ఉద్యోగాలు..ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు పోలీస్ కొలువు సాధించి శభాష్ అనిపించుకున్నారు. గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమారులు జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం, పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నతస్థాయిలో ఉంచాలనుకున్న ఆ తల్లిదండ్రుల బలమైన ఆలోచనే వారిని ప్రభుత్వ కొలువులు సాధించేలా చేసింది. పెద్ద కుమారుడు గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి 2016లో సివిల్ కానిస్టేబుల్‌గా కొలువుసాధించాడు. ప్రస్తుతం బొమ్మలరామారంలో విధులు నిర్వహిస్తూ అంతటితో ఆగిపోకుండా గ్రూప్-2కు ప్రిపేర్ అవుతున్నాడు. 2వ కుమారుడు గంగిరెడ్డి గోవిందరెడ్డి 2018లో ఎఆర్ ఎస్ఐ కొలువు సాధించాడు. ఇపుడు హైద్రా బాద్‌లోని అంబర్‌పేటలో విధులు నిర్వహిస్తున్నాడు. 3వ కుమారుడు గంగిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి 2022 బ్యాచ్ కు సంబందించి రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన ఫలితాలలో 265 మార్కులను సాధించి జోన్‌లో 4వ ర్యాంక్‌ను సాధించి సివిల్ ఎస్ఐగా సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా వార్త పత్రికతో మాట్లాడుతూ.. మా ఇద్దరి అన్నయ్యల స్ఫూర్తి, మా తల్లిదండ్రుల కష్టం నేను ఈ కొలువు సాధించడానికి కృషి చేసిందని విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కొలువు సాధించాలనే మా తల్లి దండ్రుల కలను సాకారం చేసినందుకు చాలా సంతోషంగా, గర్వకారణంగా ఉందని వార్త పత్రికతో ఈ మాటలను పంచుకున్నారు.

# చర్చలకు సిద్ధమా

-బీర్ల ఐలయ్యకు సవాల్ విసిరిన బీఆర్ఎస్ నేతలు

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) : యాదగిరిగుట్టలోని స్థానిక శాసనసభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నిలయంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య అధ్యక్షతన బీఆర్ఎస్ నేతలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రె వెంకటయ్య మాట్లాడుతూ .. పీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య మతిభ్రమించినట్టు మాట్లాడుతున్నారని,డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఇటీవల



జరిగిన సమావేశంలో దళితబంధు పథకానికై లబ్ధిదారులెవ్వరూ ఎవ్వరికి లంచాలు ఇవ్వవద్దని, అడిగిన వారిని చెప్పుతో కొట్టమని చెప్పారని, కానీ బీర్ల ఐలయ్య దళిత బంధు పథకాన్ని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే లంచం తీసుకున్నారని ఆరోపిస్తే నిరూపించమని మహేందర్‌రెడ్డి సవాల్ విసిరారని అన్నారు. అది నిరూపించకుండా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి కల్లిబొల్లి మాటలతో పబ్బం గడుపుతున్నారని, దళితబంధు పథకంలో ఎమ్మెల్యే లంఛం తీసుకున్న మాటను నిరూపించకుండా మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గొంగిడి మహేందర్‌రెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తున్నావ్ కాబట్టే ల్యాండ్ గ్రాబర్ అన్నారని, నేను ల్యాండ్ గ్రాబర్ కాదని మంగళవారం పాత్రికేయుల సమావేశంలో చెప్పావని, బీర్ల ఐలయ్య ల్యాండ్ గ్రాబర్ అనడానికి పూర్తి సాక్ష్యాలు ఉన్నాయని పాత్రికేయుల ముందు ఫోర్జరీ సంతకాలు ఉన్న భూసంబంధిత పత్రాలు బహిర్గతం చేశారు. బీర్ల ఐలయ్య నీ ఊరు అయిన సైదాపూర్‌కే చర్చలకు వస్తాం .. ఎప్పుడు రావాలన్నది నువ్వే చెప్పు .. నువ్వు ల్యాండ్ గ్రాబర్‌వి అనడానికి పూర్తి సాక్ష్యాలను నువ్వు నా దేవుళ్ళు అని చెప్పిన ప్రజల ముందు బహిర్గతం చేస్తామని, ఇది అబద్దమని నిరూపిస్తే మహేందర్‌రెడ్డితో రాజకీయ సన్యాసం అక్కడే చేపిస్తామని, లేదంటే నువ్వు రాజకీయ సన్యాసం తీసుకుంటానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జడ్పీటీసీ తోటకూరి అనురాధ వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు మిట్ట వెంకటయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శి పరితీరుపై పరిశీలన

-అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి



వలిగొండ, (ప్రభాతవార్త) : జూనియర్ పంచాయతీ కార్యదర్శి పనితీరును ప్రభుత్వ ఆదేశానుసారం పరిశీలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి జూనియర్ అన్నారు. పంచాయతీ కార్మికులు 4 సంవత్సరాలు శిక్షణ కాలం పూర్తి అయిన వారు జిల్లాలో 186 మంది ఉన్నారని, వీరు పనితీరును పరిశీలించి 70 శాతం మార్కులు సాధించిన వారిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని, ముఖ్యంగా గ్రామాలలో వారు చేసిన పనుల తీరు, సానిటేషన్, హారితహారం, డ్రైనేజీ క్లీనింగ్, పన్నుల వసూలు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపు, ఎలక్ట్రిసిటీ బిల్ చెల్లింపు, జనన, మరణ నమోదు కార్యాలయ రికార్డుల పరిశీలన చేయడం జరుగుతుందని, గ్రామాల్లో కూడా పరిశీలన బృందం పర్యటించడం జరుగుతుంది. 70 శాతం మార్కులు సాధించడానికి వారు తిరిగి 6 నెలలు శిక్షణ చేయాల్సి వస్తుందని, అదే విధంగా వీఆర్ఏ పంచాయతీ కార్యదర్శులను నేడు భువనగిరిలో జరిగే మంత్రి కార్యక్రమంలో రెగ్యులరైజ్ చేసి పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట డీఎల్‌పీవో సాధన, ఎంపీవో అంజిరెడ్డి ఉన్నారు.

# ఆత్మగౌరవ ప్రతీక డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు



కోదాడ రూరల్, ఆగస్టు 9 (ప్రభాతవార్త)

పేదలు ఆత్మగౌరవంగా బతికేందుకు సీఎం కెసిఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో రూ. 32.24 కోట్ల వ్యయంతో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించాలనే లక్ష్యంతో నిర్మించారన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించడానికి మన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు ఇరుకు గదులు, ఇబ్బందులతో కూడిన నిధులు, అతి తక్కువ వ్యయంతో అరకొర వసతులతో ఇచ్చిన ఇండ్లు కాకుండా సీఎం కెసిఆర్ తెలంగాణలోని నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వమే స్వంతంగా నిర్మించి లబ్ధిదారులకు అప్పగిస్తున్నదన్నారు. ఇలా ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదన్నారు. ప్రభుత్వం నిరుపేదల పక్షపాతిగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాలు రెండు కండ్లుగా కెసిఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా స్వంత స్థలం ఉన్న వారికి ఇండ్ల నిర్మాణానికి రూ. 3 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ లబ్ధిదారులను ఎంపి చేశామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతి నిధులు,అధికారులు,పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ఇంచార్జిలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద గృహలక్ష్మి ధరఖాస్తుదారుల గోస

-బదిలీలో తహసిల్దార్ .. సెలవుల్లో నయాబ్ తహసిల్దార్
-తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులు, రైతులు అవస్థలు
-మీ సేవా కేంద్రాల్లో కిక్కిరుస్తున్న గృహలక్ష్మి ధరఖాస్తులు దారులు





ఆర్ఐకు పనిభారం పెరిగి తంటాలు పడుతున్నారు.

వలిగొండ, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మండలాల్లో 2వ మండలం వలిగొండ మండలం. 37 గ్రామపంచాయతీలు, 10 ఆవాస గ్రామాలు ఉన్న వలిగొండ మండలంలో ఇంచార్జ్ అధికారులు దిక్కాయ్యారు. తహసిల్దార్ బదిలీపై వెళ్ళగా .. నయాబ్ తహసిల్దార్ సెలవుల్లో ఉన్నారు. ఇక మిగిలిన ఆర్ఐ, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, జీహెచ్ఎంసీ పరిధిలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో పరిశీలన కోసం విధులపై వెళ్ళారు. దీంతో ఇక కార్యాలయంలో ఒక ఇంచార్జ్ తహసిల్దార్, ఒక గిర్దావర్ మాత్రమే ఉన్నారు. విద్యార్థులు ధృవీకరణ పత్రాలు, రైతుల రిజిస్ట్రేషన్ పహనీలు వంటి పనులు కుంటుపడడంతో విద్యార్థులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులను నియమించాలని విద్యార్థులు, రైతులు కోరుకుంటున్నారు. దీనికి తోడు పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంపై ధరఖాస్తులు చేసుకునేందుకు కుల, ఆదాయ ధృవపత్రాలు అవసరం ఉండడంతో లబ్ధిదారులు తహసిల్దార్ కార్యాలయానికి రాక తప్పదు. ఇక్కడ మాత్రం అధికారులు లేనందున గృహలక్ష్మి పథకంపై ధరఖాస్తుదారులకు ఆందోళన మొదలైంది. ఈ పథకం కోసం పట్టణంలోని మీ సేవా కేంద్రాల వద్ద తహసిల్దార్ కార్యాలయాల వద్ద జనసంచారం ఎక్కువైంది. ఈ పథకానికి నేడు సాయంత్రం 5 గంటల వరకే సమయం విధించడంతో కేవలం ఒక్క రోజులో ధరఖాస్తు చేసుకోవడం జరుగుతుందా అని ఆందోళన చెందుతున్నారు. ఇంచార్జ్ తహసిల్దార్ రిజిస్ట్రేషన్ పనులు చేయడంతో

## గడువు పెంచాలి

సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షలు గృహలక్ష్మి పథకం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. అందుకు కేవలం మూడు రోజులు మాత్రమే సమయం ఇవ్వడం కారణం:గా లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకోవడానికి వీలుకానీ కారణంగా గడువు పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు. జిరాక్స్ సెంటర్ల వద్ద కూడా ప్రజలు బారులు తీరారు. వలిగొండ పట్టణంలో రోడ్ల వెంట ఎక్కడ చూసినా జనమే జనం.

## -తహసిల్దార్ కార్యాలయంలో వెంటనే అధికారులను నియమించాలి

గృహలక్ష్మి పథకం కోసం ధరఖాస్తు చేసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు లేక కుల, ఆదాయ, ధృవపత్రాల కోసం ఇబ్బందులు కలుగుతుంది. జిల్లా అధికారులు స్పందించి అధికారులను నియమించి గృహలక్ష్మి పథకం గడువు పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు.



# నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎల్.మంగ



గుండాల, ప్రభాతవార్త : మండల నూతన తహసిల్దార్ గా మంగళవారం ఎల్.మంగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్లగొండ జిల్లా హాలియాలో విధులు నిర్వహించి బదిలీపై తహసిల్దార్‌గా గుండాలకు వచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ డి.శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎంపీఎస్‌వో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నాగార్జున, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపి బడుగుల లింగయ్య యాదవ్



కేతేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త: నేషనల్ హైవే 65 హైద్రాబాద్, ఏపిలోని అమరావతిని కలుపుతుందని బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఎన్‌హెచ్ 65లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మల్కాపూర్ నుంచి రామాపురం వరకు 150 కిలోమీటర్ల మేర ఉంటుంది. మల్కాపూర్ నుండి రామాపురం ఎక్స్‌రోడ్ వరకు రోడ్డును 6లైన్లకు విస్తరించాలని దీనికి కావాల్సి న భూమి కూడా అందుబాటులో ఉందని కేంద్ర మంత్రి గడ్కరిని ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ కోరారు. పోచంపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని విజ్ఞప్తి ఎన్‌హెచ్ 65 ఏర్పాటై 11 ఏళ్ళు పూర్తయిన ఆరోడ్డు గుండా ఉన్న గ్రామాల వెంట సర్వీస్ రోడ్డు, డ్రైనేజీలు, అండర్ పాస్‌లు మంజూరు కాలేదు. దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నందున పోలీసులు బ్లాక్ స్పాట్‌గా గుర్తించారు. అందులో చౌటుప్పల్, గుండ్రంపల్లి, పెద్దకాపర్తి, చిట్యాల్, కట్టంగూర్, టేకుమట్ల, ముకుందాపురం, ఆకుపాముల, కోమరబండ ఎక్స్ రోడ్డు జంక్షన్, రామాపురం ఎక్స్ రోడ్ జంక్షన్లు ఉన్నాయి. సూర్యాపేట పట్టణంలోని పలు జంక్షన్లలో అండర్‌పాస్‌లు మంజూరైనా ఇంకా పనులు ప్రారంభించలేదు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి ఇప్పటికే ఉన్న 4లైన్ల రోడ్డను 6లైన్ రోడ్డుగా విస్తరించాలని గడ్కరీని కోరారు. ఎన్‌హెచ్ 163పై వంగపల్లిలో ఫ్లైఓవర్ బ్రిడ్జి ఇప్పటికే మంజూరైనా పనులు మందుకు సాగడం లేదు. ఆ పనులు వేగవంతం చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్.హెచ్ 167లోని సీతారామపురం, చిలుకూరు, ముకుందాపురం నేరేడుచర్ల, అప్పన్నపేట గ్రామ రహదారులను 4లైన్లుగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కెసిఆర్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు సరికాదు


- కెసిఆర్ విజయ్ ఉన్న నాయకుడు
- తెలంగాణ సమాజం కాంగ్రెస్‌ను నమ్మరు
-ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయం
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న కెసిఆర్‌పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం సరికాదని ప్రతిపక్షాలు మాట్లాడుతున్న భాష ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం నల్లగొండలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు నాలుగు రోజులపాటు జరిగాయని, సభలో వివిధ బిల్లులను పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయం. ఉభయ సభల్లో ఆమోదించి ఆర్టీసి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాము. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఆర్టీసిని ప్రభుత్వంలో కలిపారు. ఆర్టీసి కార్మికుల సంక్షేమానికి కెసిఆర్ విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో కన్న కలలు అన్ని సాకారం చేస్తున్నారన్నారు. పాపం కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్క ఛాన్స్ అని అడుగుతున్నారు. వాళ్లకు 50ఏళ్ల అవకాశం ఇస్తే ఏం చేశారని మండిపడ్డారు. విజన్ ఉన్న నాయకుడు కెసిఆర్ అని అన్నారు. కాంగ్రెస్, బిజెపిపార్టీలవి పగటి కలలుగానే మిగిలిపోతాయని తెలిపారు. కేంద్రం ఒక్క మంచి పని కూడా చేయలేదని తెలంగాణపై విషం చల్లుతున్నారన్నారని మండిపడ్డారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బిజెపికి లేదన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నాడని, నిర్లజ్జగా, అడ్డగోలుగా ఆరోపణలు చేయడం రేవంత్‌కు పరిపాటిగామారిందన్నారు. కెసిఆర్‌పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిది తెలంగాణపై ప్రేమ లేదు, ఆయనది కపట ప్రేమ మా త్రమే అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని సిఎం కెసిఆర్ అమలు చేశారని తెలిపారు.

# ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త : ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రజలకు ఉచితంగా అత్యవసర సేవలు అందించేలా ముఖ్యమంత్రి కెసిఆర్ 108, 102 వాహనాలను మంజూరు చేసారని నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో 108, 102 వాహనాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ, ప్రజలకు ఉచితంగా అత్యవసర సేవలందించేలా ముఖ్యమంత్రి కెసిఆర్ 108, 102 వాహనాలను మంజూరు చేసారని భూపాల్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ నల్లగొండలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. హాస్పటల్‌లో ఐసియు బెడ్స్, ఆక్సిజన్ బెడ్స్‌తోపాటు తల్లీ బిడ్డల సంరక్షణకు ఎంసిహెచ్ హాస్పటల్ నిర్మించినట్లు భూపాల్‌రెడ్డి తెలిపారు. అనంతరం హాస్పటల్‌లో డయాలసిస్ కేంద్రాలను, ఎక్స్‌రే కేంద్రాలను భూపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, డిఎంహెచ్‌వో కొండలరావు, ఆస్పత్రి సూపరిండెంట్ లచ్చునాయక్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



తుంగతుర్తి 09 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సోంబాబు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టిఎస్‌యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని పిఆర్‌సి కమిటీ వేసి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణ చేయాలని, పాఠశాలల్లో స్కావెంజర్లు, విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. అనేక రకాల ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌టిఎఫ్ మండల అధ్యక్షుడు రవిందర్, ప్రధాన కార్యదర్శి రవిందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, ఆంజనేయులు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కరించాలి



త్రిపురారం,9ఆగస్టు,ప్రభాతవార్త:

ప్రభుత్వం పేద విద్యార్థులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు తిష్టవేశాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించి,అక్కడి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలను ,వివిద పరిస్థితులను గమనించి విద్యార్థులను వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో పలు అంశాలను గుర్తించిన నాయకులు వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోకుంటే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను,మండలాధ్యక్షులు మేకల వెంకన్న, శివ, మధు, తదితరులు ఉన్నారు.

# పోటెత్తిన గృహలక్ష్మి ఆర్టీదారులు



త్రిపురారం,9ఆగస్టు,ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టినా వాటిలో లబ్ది పొందేందుకు వేలాదిగా లబ్దిదారులు మండల కేంద్రానికి తరలివస్తారు. గతంలో బిసి బంధు, మైనార్టీ బంధు తదితర పథకాల గడువు ముగిసింది.వెంటనే ఈనెల 8నుండి సొంత జాగా కలిగిన వారికి గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి 3లక్షల రూపాయలు ప్రభుత్వ ఇస్తుందనడంతో ఈ పథకంలో లబ్ది పొందేందుకు ధరఖాస్తు దారులు భారీ సంఖ్యలో తరలి రావడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు,మీసేవా కేంద్రాలు కిటకిట లాడాయి. వాటి ధరఖాస్తు గడువు ముగిసిన తరువాత వెంటనే గృహలక్ష్మిపథకం ప్రవేశ పెట్టిన ప్రభుత్వం వాటి గడువు మాత్రం మూడురోజులేనని ప్రకటించడంతో బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మీసేవా కేంద్రాలు ఆర్జీదారులతో నిండిపోయాయి, దీంతో ఊపిరి సలపని అధికారులు , ఉద్యోగులు అట్టి ధరఖాస్తులను తీసుకునేందుకు తహసీల్దార్ కార్యాయలంలో ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి గ్రామాలవారిగా ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ధరఖాస్తు స్వీకరణ గడువు తేదీ సమీపిస్తున్నకొద్దీ ఆశావహుల్లో ఆందోళన నెలకొంది. నియోజకవర్గానికి 3వేల ఇండ్లను మంజూరు చేస్తుండగా, వాటిలో ఆయా కేటగిరీలవారిగా ఎస్సీ 20,ఎస్టీ 10,మైనార్టీ,బిసి 50 ,వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించడంతో ఆయా కేటగిరీల లబ్దిదారులు ప్రభుత్వం నిర్ధేశించిన ఈ అతితక్కువ సమయంలో ధరఖాస్తు సమర్పణకు ఎన్నో వ్యయప్రయాసకోర్చి స్వయంగా లబ్దిదారులు ధరఖాస్తు చేసుకుంటున్నారు. ధరఖాస్తు వెంట సమర్పించవలసిన ధృవపత్రాలతో పాటు కుల, ఆదాయ పత్రాల సమర్పణకు మీ సేవా కేంద్రాలలో భారీ రద్దీ ఏర్పడింది, ధరఖాస్తు గడువు మరింత పెంచాలని పలువురుకోరుతున్నారు.

# కిందిస్థాయిలో సమస్యలు పరిష్కరించకుంటే..నేరుగా తనకు ఫిర్యాదు చేయండి



మిర్యాలగూడ రూరల్, అగస్టు 9 ప్రభాతవార్త

విద్యుత్‌పరంగా సమస్యలపై కిందిస్థాయి అధికారులను కలిసి ఫిర్యాదు చేయాలని, సమస్య పరిష్కారం కాకపోతే తనను సంప్రదించాలని మిర్యాలగూడ ట్రాన్స్‌కో డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సమస్య వచ్చినప్పుడు సంబంధించిన లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలని, అప్పటికీ స్పందించకపోతే ఎఈలకు, ఎడిలకు ఫిర్యాదు చేయాలన్నారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అలా కాకుండా ప్రతి చిన్న విషయాన్ని నేరుగా తనకే ఫిర్యాదు చేయడం ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4గంటల తర్వాత కార్యాలయంలో తాము అందుబాటులో ఉంటానని చెప్పారు. పశువులు విద్యుత్ పరికరాల దగ్గరికి పోన్వికుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్లకు సిబంధించిన కరెంట్ వైర్లు కిందికి వేలాడితే అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. విద్యుత్ వైర్ల కింద చెట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. కరెంట్ పోయినా..కరెంట్ వైర్లు తెగిన, ఫీజులు పోయిని, స్తంభాలు పడిపోయిన, ట్రాన్స్‌ఫార్మరంలో సమస్యలు వచ్చినా ముందుగా లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అ తర్వాతనే మండల, డివిజన్‌స్థాయి అధికారులకు వివరించాలన్నారు. మండల వారీగా అధికారుల ఫోన్‌నెంబర్లు సంబంధిత కార్యాలయం వద్ద నోటీస్ బోర్డుపై ముద్రించబడి ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# యువత సమస్యలపై పోరాటం చేయాలి



మిర్యాలగూడ క్రైం, అగస్టు 9 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో అవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ జెండా అవిష్కరించారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ముఖ్యఅతిథిగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలో యువకులు ఎక్కువగా ఉన్నది మన భారతదేశంలోనే అని, అలాంటి దేశంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్యతో యువత పోరాడుతున్నారని,ప్రతి ఒక్క నిరుద్యోగులు సమస్యలపై పోరాడాలని యువజ కాంగ్రెస్ వారికి అండగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ నాయకులు ప్రధానపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, సికిందర్, సతీష్‌నాయుడు, అశోక్, ముజ్జా చంటి, చిలక విజయ్, కిషన్‌నాయక్, గిరి, బాబా, గోవింద్‌సింగ్, బన్నీ, సురేష్, ఉబ్బపల్లి కాశయ్య, బబ్లూ, మస్తాన్, మహేష్, ఇమ్రాన్, శరత్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి ధరఖాస్తు గడువును పెంచండి



త్రిపురారం,9ఆగస్టు,ప్రభాతవార్త:

పేదింటివారి సొంతింటికల నెరవేరేందుకు ప్రభుత్వం ప్రకట ించిన గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకునే గడువును పెంచాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ బాస్కం నాయక్ అన్నారు. బుధవా రం స్థానికంగా ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఎన్నాళ్లుగానో ఎదురు చూసిన గృహలక్ష్మి పథకం ధరఖాస్తులు ఈనెల 8నుండి 10వరకు మాత్రమే స్వీకరిస్తారనే ప్రకటనతో ఆశావహుల్లో ఆందోళన మొదలైందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం వచ్చిన ధరఖాస్తులను క్షేత్రాస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి నిజమైన లబ్దిదారులకు పథకం వర్తింపజేయాలని అన్నారు. ధరఖాస్తు సమయంలో సమర్పించాల్సిన ధృవపత్రాలను అందించేందుకు తక్కువ సమయం ఉన్నందున లబ్దిదారులు కంగారు పడుతున్నారన్నారు.

# లావుడితండాలో రఘువీర్‌రెడ్డి తండా నిద్ర



మిర్యాలగూడ రూరల్, అగస్టు 9 ప్రభాతవార్త

టిపిసిసి అదేశాల మేరకు తండానిద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండలం లావుడి తండాలో టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి తండానిద్ర కార్యక్రమాన్ని నిర్వహి ంచనున్నారు. అదే గ్రామంలో సాయంత్రం 7గంటలకు లావుడి తండాలో బస చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అయన వెంట నాయకులు నూకపంగ శ్రీనివాస్, పొదిల వెంకన్నయాదవ్, సలీం, కడారి వెంకట్‌యాదవ్, అరీఫ్‌లున్నారు.

## మిర్యాలగూడ వార్త



# సమ్మె విరమణ

ఆత్మకూర్‌ఎస్, ఆగస్టు 9, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామపంచాయితీ కార్మికులు గత 35 రోజుల నుండి చేస్తున్న సమ్మె విరమణ చేస్తున్నట్లు బుధవారం ఎంపీడీఓ మండల కార్యాలయంలో విరమణ పత్రం అందజేశారు. రాష్ట్ర జేఏసీ కార్మిక సంఘాలు రాష్ట్ర గ్రామీణ శాఖమంత్రి వర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జరిగిన చర్చలలో కార్మికులకు తగిన న్యాయం చేస్తా అని మీ సమస్యలు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి మీకు తొందరలో తీపికబురు చేస్తా అన్నారు. అనంతరం సమ్మె విరమిస్తున్నట్లు జేఏసీ నాయకులు తన్నీరు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు మండల అధ్యక్షులు కార్యదర్శులు, గ్రామపంచాయితీ కార్మికులు అందరు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




ఆలేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:

యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని బుధవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవన్‌లో యూత్ కాంగ్రెస్ జెండాను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌యూత్ కాంగ్రెస్ అద్యక్షులు జూకంటి సంపత్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకుంట్ల లోకేస్, వైస్ ప్రెసిడెంట్ బిసా కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధియే లక్ష్యం: చైర్మన్

ఆలేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధియే లక్ష్యం అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ మొదటి వార్డులో గణేష్‌నగర్ సుమారు 9 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో సీసీ రోడ్డును శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హాయంలో మున్సిపాలిటీలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని కొనియాడారు. అనంతరం చైర్మన్‌కు వార్డు కౌన్సిలర్ చింతలపని సునీత మహేందర్‌రెడ్డి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ సంఘ భూపతి, కోఆప్షన్ నెంబర్ బ్యూలారాణి, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, కాంట్రాక్టర్ కృష్ణ, ద్వారపు శంకర్, ఎల్లల నరేందర్, ఎండి బాబా, దొనకొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి విధించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రభుత్వం మండలానికి విధించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జడ్పీ సీఈవో సురేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి క్షేత్ర స్థాయి అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. 9వ విడత హరితహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని, సంపద వనాలను దోసపహాడ్, నాగులపహాడ్ గ్రామాల్లో ఏర్పాటు చేయగా వాటిలో మొక్కలు నాటి మాస్ ప్లాంటేషన్స్‌ను కొనసాగించాలని తెలిపారు. వజ్రోత్సవాల కార్యక్రమాన్ని గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్ 2023 అగ్రికల్చర్ లాంటి కార్యక్రమాలను ఈ నెల 15 నాటికి పూర్తి చేయాలని కోరారు. అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను గుర్తించాలని, వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయితీ భవనాలను పూర్తి



చేయాలన్నారు. గ్రామాల్లో అధికారులు ఉండి ప్రజలకు అన్ని అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఇంచార్జి బాణాల శ్రీనివాస్, ఎంపీవో నరేష్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, వివిధ శాఖల ఏఈలు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సెమినార్‌ను జయప్రదం చేయాలి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఉమ్మడి పౌరస్మృతి - మణిపూర్ పరిణామాలు - బిజెపి ప్రభుత్వ విధానాలు అనే అంశంపై ఈ నెల 12న జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే పాలసీ, ఒకే మతం అంటూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దోపిడి, వివక్ష, ఉన్మాదంతో కుట్రలు చేస్తుందన్నారు. సోదరభావంతో మెలుగుతున్న



ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి పేరుతో చీలికలు తెచ్చే కుతంత్రాలకు పూనుకుంటుందని తెలిపారు. మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక లౌకికవాదులు, మహిళలు, యువజనులు అధిక సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేయాన్నారు. ఈ నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సూపరి ంటెండెంట్ వడ్డమూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఇంటింటికి జాతీయ జెండా కార్యక్రమం అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి పోస్టాఫీస్‌లో జాతీయ జెండాను రూ. 25కు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో పోస్టాఫీస్‌లో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో జాతీయ జెండాలను విక్రయిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా దేశ నవ గ్రతలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం పలువురికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు సైదిరెడ్డి, సురేష్, పోస్టుమాస్టర్లు యాదగిరి, మిథున్, సైదులు, వెంకన్న, బొజ్జ సునీల్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త



విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వార్డు కౌన్సిలర్ దొంగరి మంగమ్మతో కలిసి యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య అందించబడుతుందన్నారు. ఉన్నత ప్రమాణాలతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన అభ్యసన నిర్వహించబడుతుందని, కావున విద్యార్థులు చదువులో రాణించి పాఠశాలకు, తల్లిద ండ్రులకు మంచి పేరుతీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మల్లెల ఉదయశ్రీ, ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, మాతంగి ప్రభాకర్, యరబోయిన ఉపేందర్, కుమ్మరి శేషగిరి, ఆరె వసంతరావు, కొంద వెంకటేశ్వర్లు,చక్కర రవీందర్‌రెడ్డి, అన్వేష్, పులి దీనారాణి తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఎలు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం జాయిన్ కావాలి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



ఈ నెల 11న సుమంగళి ఫంక్షన్ హాల్ నందు జరిగే కార్యక్రమానికి విఆర్‌ఎలంతా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా విఆర్‌ఎలకు జాయింగ్ ఆర్డర్స్ అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా నాలుగు సంవత్సరాల సర్వీస్ ఉన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పనితీరును అంచనా కమిటీ అందజేసిన నివేదిక ప్రకారం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు 18 మందికి పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ - 4గా నియామక పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. మిగతా వారు అధైర్యపడవద్దని వారికి అసెస్మెంట్ పూర్తి అయిన తరువాత ఇవ్వబడతాయని, ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని తెలిపారు.

# క్రీడా పోటీలకు ఎంపికలు

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

2023-24కు సంబంధించి ప్రభుత్వం నిర్వహించే ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌లో భాగంగా అథ్లెటిక్స్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్రికెట్, చెస్, క్యారమ్స్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ తదితర క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ సెలక్షన్ ట్రయల్స్ ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి బి. వెంకటరెడ్డి తెలిపారు. క్రీడల్లో పాల్గొనదలచే ఉద్యోగులు ఈ నెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయ ంలో సర్వీస్ సర్టిఫికెట్ లేదా ఐడెంటిటీ కార్డుతో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ఉగ్రవాదుల చేతిలో మరణించిన మహేష్ కుటుంబానికి సన్మానం

తుంగతుర్తి 09 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు స్వాతంత్ర సమరయోధులు మరియు వీర మరణం పొందిన జవాన్ల కుటుంబాలకు సన్మానం చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లాలో సెమీ ఉగ్రవాదుల చేతిలో వీర మరణం పొందిన మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ వాసి హోంగార్డు కుమ్మరి మహేష్ తండ్రి కుమ్మరి రామచంద్రు బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్షులు గాజుల మహేందర్, బిజెవైఎం మండల అధ్యక్షులు నాగరాజు, వెలుగుపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీహరి, బద్రి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐను సన్మానించిన ఆర్‌విఎస్‌పి విద్యార్థి సంఘం నాయకులు

పెన్‌పహాడ్, ఆగస్టు 9 ప్రభాతవార్త



ఇటీవల మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నర్సింగ్ వెంకన్నగౌడ్‌కు ఆర్‌విఎస్‌పి విద్యార్థి సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చామకూరి మహేందర్‌గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ జెఎసి నాయకులు గుండు లక్ష్మీనారాయణ, నెమ్మాది నరేష్, దుబాని మల్లేష్ యాదవ్, మద్దోజు నాగేంద్రచారి, పేరం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో బోధన సిబ్బందికి ఇంటర్వ్యూ

పెన్‌పహాడ్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గంటల ప్రాతిపదికన బోధించుటకు పిజిటి గణితం, టిజిటి హిందీ ఖాళీలు కలవని అర్హత కలిగిన వారు ఇంటర్వ్యూకు హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ గుంజా ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ పిజిటి గణితంకు ఎమ్మెస్సీ బిఇడి, టెట్ అర్హత సాధించి ఉండాలని, టిజిటి హిందీకి హిందీ పండిట్ ట్రైనింగ్, టెట్ అర్హత సాధించి ఉండాలన్నారు. అర్హతలు, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు పాఠశాల కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్‌తో సంప్రదించాలని కోరారు. అదే రోజు ఇంటర్వ్యూ, డెమో కలదని తెలిపారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె విరమణ

పెన్‌పహాడ్, ఆగస్టు 9 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని గత 34 రోజులుగా నిర్వహించిన దేశవ్యాప్త నిరవధిక సమ్మెను బుధవారం విరమించి విధుల్లోకి చేరుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్‌కు విధుల్లోకి చేరుతున్నట్లుగా వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నరేష్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మీ సేవా కేంద్రాల వద్ద గృహలక్ష్మి ఆన్‌లైన్ దరఖాస్తు గడువును పొడిగించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గతంలో చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ గృహలక్ష్మి పథకానికి రూ. 3 లక్షలు సరిపోవని ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రూ. 5 లక్షలు ఇవ్వాలని, గృహలక్ష్మి దరఖాస్తులకు కేవలం మూడు రోజులే గడువు ఇవ్వడం వల్ల చాలా మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకోవడం లేదన్నారు. అంతే కాకుండా కుల, ఆదాయ సర్టిఫికెట్లు కావాలని నిబంధన పెట్టడంతో మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆన్‌లైన్ దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడిగించాలన్నారు. దరఖాస్తుదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే తీర్మానం చేయాలన్నారు.

# గృహలక్ష్మి పథకం అర్హులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

**వలిగొండ, ప్రభాతవార్త :**

గృహలక్ష్మి పథకం అర్హులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని ఈ నెల 10 వరకు మాత్రమే ప్రభుత్వం గడువు పెట్టడం వల్ల అర్హులైన వారందరూ ధరఖాస్తు చేసుకునే పరిస్థితి లేదని వెంటనే ప్రభుత్వం గడువు ఈ నెల చివరి వరకు పెంచాలని నిజమౌన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి ఎం.డీ.జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీయం వలిగొండ మండల కమిటీ సమావేశం మండల నాయకులు మొగిలిపాక గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై ఎం.డీ.జహంగీర్ మాట్లాడుతూ .. ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం కింద ఇల్లు లేని లబ్ధిదారులకు ఇండ్లు కల్పించడం వల్ల అనేకమంది నిజమైన లబ్ధిదారులు ధరఖాస్తు కొరకు కేవలం రెండు రోజులు మాత్రమే అవకాశం కల్పించడం వల్ల అనేకమంది నిజమైన లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకునే పరిస్థితులు లేవని ధరఖాస్తులకు కూడా అనేక ఆంక్షలు ప్రభుత్వం పెట్టిందని కులం, ఆదాయం సర్టిఫికేట్లు రెండు రోజుల్లో ఏ రకంగా వస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే గడువు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇల్లులేని లబ్ధిదారులకు ఇస్తామని ప్రభుత్వం చెపుతున్న ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సు చేసిన వారికే ఇస్తారని ప్రచారం సాగుతుందని వెంటనే ఎలాంటి రాజకీయ జోగ్యం లేకుండా గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల



కురిసిన అకాల వర్షాల వల్ల ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఒక మండలం నుండి మరొక మండలానికి వెళ్ళే లింకు రోడ్డు బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని వెంటనే రోడ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం చర్యలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సీపీయం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీపీయం మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి, తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, కల్యాకొరి రామచందర్, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కొండే కృష్ణయ్య, వాకిటి వెంకట్‌రెడ్డి, కందడి సత్తిరెడ్డి, కల్యాకొరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య, కవిడే సురేష్, బోమనబోయిన జంగయ్య, పాల్గొన్నారు.

# దళిత బంధురాలేదని ఆత్మహత్య చేసుకున్న రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మండలంలో మంగళవారం దళితబందు రాలేదనే మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న కూరెళ్ళ రమేష్ పార్థివ దేహాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారికుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మృతుని కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు అతని కుమారుడు కూరెళ్ళ కిరణ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ పథకాలు అందలేదని ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, మీకేదైన సమస్య ఉంటే కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువస్తే మీ తరుపున కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందని తెలిపారు. కేసిఆర్ మంగళవారం గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు గడువు ఇచ్చి నేటితో గడువును ముగిస్తున్న పరిస్థితి ఉందని తెలంగాణ ప్రజలు ప్రతీది గమనిస్తున్నారని అన్నారు. కేసిఆర్ చేసే ప్రతి పని ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని చేస్తున్నదే తప్ప ప్రజల మీద చిత్తశుద్ధి లేదని, ఎన్నికల అనంతరం మళ్ళీ ప్రజలను మరిచి ప్రగతిభవన్‌లో ఎవరికి కలవకుండా రాజభోగాలు అనుభవిస్తుంటాడని,



ప్రజల గోడు పట్టని ముఖ్యమంత్రి కేసిఆర్ అని, ఆయన పద్ధతులు మార్చుకోవాలని అన్నారు. వరదలు వచ్చి ప్రజలు చనిపోయినా, పంటనష్టం జరిగినా కానీ అసెంబ్లీలో ఆ ప్రస్తావన లేకుండా కేసిఆర్‌ను పొగడడానికే సరిపోయిందని, ఆర్టీసీ విలీనం కూడా చిత్తశుద్ధి లేకుండా చేశారని, రాష్ట్ర ప్రజలు మొత్తం చూశారని, వచ్చే ఎన్నికల్లో కేసిఆర్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అడ్వకేట్ యుగంధర్, అవిలిమల్లు, పైళ్ళ నర్సిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెడే మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కారుపోతుల వెంకన్న, పట్టూరి అంయ్య గడ్డం లక్ష్మయ్య, మోత్కూరు సురేష్‌చారి, జినుకల కనకయ్య, ఉయ్యాల అంజయ్య, ఎం.డీ.సమీర్, మెంట నరసింహా, బుషిపాక రమేష్, ఏరసానిపల్లి సందీప్, బందెల రవి, గుండు రాజేష్, యాదగిరి, వర్రె మధు, వర్రె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి ధరఖాస్తుల గడువు పెంచాలి

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

గృహలక్ష్మి ధరఖాస్తుల గడువు పెంచాలని సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం వద్ద బుధవారం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథఖం కింద ఆర్ధిఖ సహాయం అందించే పథకం మంజూరు కొరకు ధరఖాస్తు చేసుకునే గడువును 20 రోజులకు పెంచాలని, గృహలక్ష్మీ పథకం మంజూరు కొరకు చాలా తక్కువ సమయం కేటాయించి ప్రజలకు చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కులం, ఆదాయం, సర్టిఫికేట్ మినహాయించి మీ సేవా కేంద్రం నుండి తీసుకోవాలని, కుల, ఆదాయం సర్టిఫికేట్ చేయడానికి దాదాపు 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం అధికారులు ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మీ పథఖం ఆర్ధిక సహాయం




మంజూరుకై ధరఖాస్తు చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బందులు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం అమలు చేయాలని గడువును పెంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, సీపీఐ నాయకులు గాజుల స్వామి, బీరకాయల పోషయ్య, బొట్ల ఎల్లయ్య, కట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం దరఖాస్తులను ఈనెల చివరి వరకు పొడిగించాలి

**మోత్కూరు ప్రభాతవార్త:**

గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల చివరి వరకు పొడిగించాలని కోరుతూ సీపీఎం పార్టీ మోత్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరు తహసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి మాట్లాడుతూ.. సొంత స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి మూడు రూ.లక్షల ఆర్థిక సాయం అందిస్తామని, కొన్ని సంవత్సరాలుగా ఊరిస్తూ వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేవలం రెండు రోజులు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం ఇచ్చిందని, గృహలక్ష్మీ పథకం దరఖాస్తుతో పాటు, స్తలం రిజిష్టేషన్, కుల, ఆదాయ, ధృవీకరణ పత్రాలు, ఆధార్, ఆహార భద్రత కార్డు, బ్యాంకు ఖాతా, జత చేయ్యాలనే నిబంధనలు ఉండటంతో ఈ రెండు రోజుల్లో ఎలా దరఖాస్తు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు పేద ప్రజలను ఊరించి, ఉసూరు మనిపించినట్లు ఉందని, అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల చివరి వరకు అవకాశం




కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చింతకింది సోమరాజు, మెతుకు అంజయ్య, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, గుండు లక్ష్మి, పల్లపు లత, బొంత నర్సయ్య, శ్రీగిరి జ్యోతి, లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# తాటి చెట్టుపై నుండి పడి గీతాకార్మికుడు మృతి

**వలిగొండ, ప్రభాతవార్త :**

తాటిచెట్టుపై నుండి పడి గీతాకార్మికులు మృతిచెందిన సంఘటన మండలంలోని పొద్దుటూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు పొద్దుటూరు గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాస్ (47) వృత్తిలో భాగంగా మంగళవారం కల్లు గీసే క్రమంలో తాటిపెట్టు ఎక్కగా



ప్రమాదవశాత్తు కింద పడగా తీవ్రగాయాలై మృతిచెందడం జరిగింది. కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించగా పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

# పశువైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిభిరం

**గుండాల, ప్రభాతవార్త :**

పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల మండలంలోని అంబాల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు, ముద్ద చర్మం వ్యాధి టీకాలు పశువులలో నట్టల నివారణ కార్యక్రమం నిర్వ



హించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ యాస బాసిరెడ్డి, పశువైద్యాధికారులు డా.ప్రత్యూష, డా.యాకూబ్, వీ.ఏ.ప్రవీన్, గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, శ్రీను, శేఖర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

**గుండాల, ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలకు 1978-1979వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు అన్నదమ్ములు కొత్తోజు సత్యనారాయణ, కొత్తోజు వెంకటరామారావు వారి తండ్రి కొత్తోజు చంద్రయ్య జ్ఞాపకార్థంగా రూ.21వేల విలువ గల మైక్ సెట్‌ను హై స్కూల్ హెడ్ మాస్టర్ గిరివర్ధన్‌కు అందించారు. ఈ



కార్యక్రమంలో అన్నెపర్తి భిక్షం పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనా పాండు, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జనార్ధన్, పశు వైద్య సిబ్బంది ఎన్.శేఖర్, వి.శేఖర్, ఎన్.రాఘవేందర్, ఎండి.శంషుద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, కర్ణాకర్, పశుమిత్రలు కావ్య, శ్రీలత, లలిత, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

*శాలిగౌరారం 09 ప్రభాతవార్త*

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సైనికుల్లా పనిచేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకోని బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కిరణ్‌కుమార్‌రెడ్డి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న కెసిఆర్‌ను వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలన్నారు. ఇచ్చి హామీలు తుంగలో తొక్కి మళ్లీ ప్రజలను ఓట్లు అడగడానికి వస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో దోచుకున్న డబ్బులను ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి కెసిఆర్ ప్రణాళిక చేస్తున్నాడన్నారు. ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి



సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా యూత్ కాంగ్రెస్ మమతా నాగిరెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జవహర్, మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పరమేష్‌గౌడ్, నాయకులు సమరంరెడ్డి, వెంకటయ్య, విజయ్, అంజయ్య, వెంకటరెడ్డి, రవిందర్‌రెడ్డి, సతీష్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పోస్టరు ఆవిష్కరణ

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12న జిల్లా కేంద్రంలో ర్యాలీలు, ధర్నాలు సెప్టెంబర్ 1న హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద జరిగే మహా ధర్నా సభ పోస్టరును తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుఎస్‌సి జిల్లా నాయకులు ఎస్.సోమయ్య, ఆనంద్‌భాస్కర్‌లు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ ఆ వ్యవస్థను రద్దు చేయాలి. 317 జీవో బాధితులకు న్యాయం చేసి పిఆర్‌సి కమిటీ వేసి జూలై 1 నుండి ఐఆర్ మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఎం హామీ మేరకు 5571 టిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలని కోరారు. 2020 నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించి 398



స్పెషల్ టీచర్స్ నేషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని కోరారు. ట్రెజరిలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉనంన బిల్లులను సత్వరమే చెల్లించాలని పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల సోమయ్య, వి.ఎల్.ఎన్.చారి, వీరునాయక్, యాదయ్య, హుస్సేన్, ఖాదర్ భాష, ఉపేందర్, ఎల్లయ్య, నాగు, నాగయ్య, మారయ్య, మహేష్, శ్రీనివాస్, వెంకటాద్రి, అంజయ్య, ప్రభాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు సన్మానం

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*

భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు తిరుమలగిరి మండలంలో బుధవారం నాడు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. తొండ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు ఈరెటి మల్లయ్య భార్య యలమంచమ్మ, మున్సిపాల్టీ పరిధిలోని చేను యాదగిరి భార్య, సక్కుభాయమ్మ, మహేశ్వరం సత్తయ్య భార్య వెంకటమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకరావడానికి తమ జీవితాన్ని త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను సన్మానించుకోవడం ఎంతో ఆనందమన్నారు. వారి స్ఫూర్తిలో దేశ నిర్మాణం కోసం భారతీయ జనతా



పార్టీ కార్యకర్తలు అహర్నిషలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, తిరుమలగిరి రూరల్ అధ్యక్షులు హనుమంతు, బంగారు రాజు, దీనదయాళ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సుభాష్‌రెడ్డి, బాలకృష్ణ, సోమయ్య, మల్లేష్, శంభులింగం, చంద్రయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*నాగారం 09 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్‌ను 70 పైసల నుండి 1.40 పైసలు పెంచినందుకు గాను బుధవారం నాగారం మండల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పాశం మధుసుదన్‌రెడ్డి మాట్లాడుతూ డీలర్ల శ్రమను గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్ కమిషన్ పెంచడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కమిషన్ పెంపు నిర్ణయంతో రేషన్ డీలర్ కుటుంబాల్లో ఆనందాన్ని నింపారని అన్నారు. డీలర్ల కుటుంబాలు ఆయనకు రుణపడి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు వినీత, పుష్పాంజలి, మట్టమ్మ, లక్ష్మి, సూరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గృహలక్ష్మికి అప్లికేషన్లు

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల మరియు మున్సిపాల్టీలలో నేడే చివరి రోజు కావడంతో బుధవారం భారీగా గృహలక్ష్మి పథకానికి అప్లికేషన్లు ప్రజలు పెట్టుకున్నారు. గృహలక్ష్మికి కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం తప్పక అనడంతో మీ సేవా, తహసీల్దార్ కార్యాలయంలో బారులు తీరారు. నేడే చివరి రోజు కావడంతో ఈ పథకం కింద ఇల్లు దక్కించుకోవాలనే ఉద్దేశంలో మహిళలు ఇబ్బంది పడ్డారు. సర్టిఫికెట్లు రావడానికి సమయం పడుతున్నందున ప్రభుత్వం అప్లికేషన్లకు గడువు పెంచాలని పలువురు కోరారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త*

రేషన్ డీలర్లకు కమిషన్ రూపాయలు 70–140 పెంచినందుకు ఇన్సూరెన్స్ కల్పించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం అర్వపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు అరుణ భద్రారెడ్డి, ప్రధాన అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, భరత్, మల్లయ్య, ఉమారాణి, శ్రీలత, నిర్మల, అంజమ్మ, పరమేష్, వెంకటేశ్వర్లు, రవిందర్, సుభద్ర, చంద్రకళ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తుంగతుర్తి




## జాతీయ చేనేత దినోత్సవాలు

*ఆలేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నటువంటి చేనేత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికులకు ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం రోజు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రకటించడం జరిగిందని ఐదు లక్షల చేనేత భీమా ప్రకటించడం జరిగిందని, 59 సంవత్సరాలు ఉన్నటువంటి చేనేత కార్మికులు మరణిస్తే వారికి చేనేత భీమా వర్తిస్తుందని అయితే ఈ రంగంపై 60 సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులు జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంతో ఈరోజు జరిగిన చేనేత దినోత్సవం రోజు 75 సంవత్సరాలు ఉన్నవారికి కూడా ఈ భీమా వర్తించే విధంగా మార్పు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, పీఎసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మురహరి, మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ బేతి రాములు, మార్కెట్ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ: చిట్యాల రవిచంద్ర

*మోతె, ఆగస్టు 9, ప్రభాతవార్త:*


గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు మండల అద్యక్షులు చిట్యాల రవిచంద్ర తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవోకు సమ్మె విరమణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయితీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్మికుల డిమాండ్స్ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కావున తాత్కాలికంగా సమ్మె విరమించుకుంన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అయితబోయిన పరుశరాములు, కార్యదర్శి నవిలే నాగరాజు, సలహాదారు జలగం తిరుపయ్య, లక్ష్మీనారాయణ, వీరారెడ్డి, నాగమణి, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలి

## విప్లవరాజ్ పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*మోతె, ఆగస్టు 9, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే గ్రూప్ 2 పరీక్షను వెంటనే వాయిదా వేయాలని పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు నెలలోనే 1వ తేదీ నుండి 23వ తేదీ వరకు గురుకుల బోర్డు పరీక్షలు ఉన్నాయని వచ్చే నెలలో టెట్ మరియు జేఎల్ తదితర పరీక్షలు ఉన్నాయని ఇవన్నీ నెలన్నర సమయంలోనే నిర్వహించడం వలన అభ్యర్థులు మానసిక ఒత్తిడిక లోనవుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. వివిధ పరీక్షలను, వివిధ సిలబస్‌లు ఉండడం కారణంగా ఒకేసారి అన్ని పరీక్షలను సన్నద్ధం కాలేకపోతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లక్షలాది మంది అభ్యర్థుల కోరిక మేరకు కనీసం 3 నెలల సమయం ఇచ్చి గ్రూప్ 2 పరీక్షను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదాపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

హుజూర్ నగర్ వార్త

# ములుగు వరద బాధితులకు రూ.70వేల సరుకుల పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

ములుగు వరద బాధితుల సహాయార్థం నేరేడుచర్లకు చెందిన సాయిసిరి సూపర్‌మార్కెట్ ఆధ్వర్యంలో సేకరించినవిరాళాలు రూ.70వేల విలువగల వస్తువులను వరద బాధితులకు పంపిణీ చేయడానికి బుధవారం తరలి వెళ్లారు. స్నేహితుల ద్వారా, ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా సేకరించిన డబ్బుతో వరద బాధితుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి బెడ్‌షీట్లు, బట్టలు, టవల్స్, లుంగీలు, దోమతెరలు, టార్పిలైట్లు, చెప్పులు, స్కూల్ పిల్లలకు షూ, హాస్టల్ విద్యార్థులకు కొబ్బరినూనె, శాస్త్రిబామ్ డబ్బాలు, బిస్కెట్ ప్యాకెట్లు కొనుగోలు చేసి పంపిణీ చేయడానికి నేడు ములుగుకు నేరేడుచర్ల నుంచి తరలి వెళ్లారు. ఈ వస్తువుల పంపిణీకి తరలి వెళుతున్న బృందానికి మార్గమధ్య లో ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామం వద్ద మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి గమనించి బాధితులకు



తీసుకెళుతున్న సామాగ్రిని పరిశీలించి బృందాన్ని అభినందించారు. ములుగు వెళ్లిన వారిలో మానుకొండ రాంరెడ్డి, యారవ సురేష్, దేవులపల్లి శంకరాచారి, జింకల భాస్కర్, కొప్పు రామకృష్ణగౌడ్, జంపాల రాకేష్, మల్లయ్యలు ఉన్నారు.

# గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మేళ్ళచెరువు ఆగస్ట్ 9 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం 34వరోజు గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు,సిబ్బంది సమ్మె నిరసనల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను, సిబ్బందిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సమ్మె శిబిరంలో వసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, భూక్యా




సైదా, చలమంచి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, మోషయ్య, వీరయ్య, కాశయ్య, ఉపేందర్, కిరణ్, నాగరాజు, నవీన్, సైదాచారి, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ్మ, కుమారి,అప్పమ్మ అని గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చింతకుంట్ల పాఠశాలకు టివి, వాటర్ ఫిల్టర్ బహుకరణ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం చింతకుంట్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలకు నల్లగొండ ఎన్ఆర్ఐ ఆర్గనైజేషన్ బుధవారం టివి. వాటర్ ఫిల్టర్‌లను విరాళంగా అందజేశారు. చింతకుంట్ల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 3ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్లను నల్లగొండ ఎన్ఆర్ఐ ఆర్గనైజేషన్‌కు చెందిన ప్రముఖ పర్యావరణవేత్త మిట్టపల్లి సురేష్‌గుప్త అందజేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులకు చేతిసంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు క్రిష్ణయ్య, ప్రాథమిక పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు షఫీ, ఉపాధ్యాయులు కె.వీరారెడ్డి, టి.ఎల్.నరసింహారావు, కొండయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

తుంగతుర్తి 09 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సోంబాబు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టిఎస్‌యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని పిఆర్‌సి కమిటీ వేసి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, పాఠశాలల్లో స్కావెంజర్లు, విద్యా



వాలంటీర్లను నియమించాలన్నారు. అనేక రకాల ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌టిఎఫ్ మండల అధ్యక్షుడు రవిందర్, ప్రధాన కార్యదర్శి రవిందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, ఆంజనేయులు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

మద్దిరాల 09 ప్రభాతవార్త

సబ్బండ వర్గాల అభివృద్ధి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో యాదవ కులస్తులకు రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 21 యూనిట్లకు గొర్రెల పంపిణీ చేశారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో నల్లాని శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి ఏదో రకంగా ఒక అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పశు వైద్యాధికారి ఆసిఫా, సర్పంచ్‌లు జ్యోతి ఉపేందర్‌రెడ్డి, వెంకన్న, ఎంపిటిసి శ్రీలత శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, నరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ

నాగారం 09 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులను బుధవారం నుండి తహసీల్దార్ కార్యాలయంలో స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి మహిళలు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు అర్హులవుతారని ఆయన తెలిపారు. ఇంటి స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 12 చివరి తేది అని తెలిపారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాల దిర్శించర్ల నందు విద్యార్థినీ విద్యార్థులకు కళ్ల కలకలకు సంబంధించిన డాక్టర్ ఆరీఫ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు జరిపారు. లకణాలు గల



విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి చికిత్స నిమిత్తం అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్టా మాధవి, ఫార్మసిస్ట్ నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎన్.కోటిరెడ్డి, స్వాతి, జి.శ్రీనివాస్, ఎస్‌కె.సభియ, వెంకటకృష్ణ, షబీనా తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటితో చెరువులు నింపాలి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

నాగార్జునసాగర్‌లో ఉన్న నీటితో చెరువులను నింపాలని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి బుధవారం కోరారు. ప్రతిసారి లాగానే ఈ సంవత్సరంకూడా వర్షాలు పడతాయని ఆగస్ట్ చివరి వరకు అయినా నాగార్జునసాగర్‌లోకి నీరు వస్తాయనే ఆశతో బోరు, బావుల కింద వీలైనంత వరకు వరిసాగు చేశారని, కానీ వర్షాలు కురవక సాగర్‌లోకి నీరు రాకపోవడంతో రైతుల ఆశలు ఆడియాశలైపోయాయని, బోర్లు, బావుల కింద నాటుకున్న నాటుకున్న వరిపంటను బ్రతికించుకోవడానికి ఎన్ని



తిప్పలు పడ్డా కూడా వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, దీనిని గమనించి ప్రభుత్వం పరిశీలించి తక్షణమే నాగార్జునసాగర్‌లోఉన్న నీటితో ఒక దఫా నీరిచ్చి చెరువులను, కుంటను నింపాలని కోరారు. చెరువులు, కుంటలు నింపడందద్వారా బోరు బావుల నీటితో భూగర్భ జలాలు పెంపొందుతాయని అన్నారు

# గృహలక్ష్మి పథకానికి 359 దరఖాస్తులు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి నేరేడుచర్ల పట్టణం, మండలం నుండి 359 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ వి.సరిత బుధవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గృహ లక్ష్మి పథకం దరఖాస్తులు తీసుకోవడానికి బుధవారం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 265 దరఖాస్తులు, నేరేడుచర్ల పట్టణం నుంచి 94 దరఖాస్తులు వచ్చినట్లుఈ దరఖాస్తులను ఈనెల 12 వరకు స్వీకరించినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు.




# కందిబండ గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ

మేళ్ళచెరువు ఆగస్ట్ 9 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో బుధవారం రూ.8లక్షల నిధులతో పురవీధులలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కందిబండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సండ్రపంగు అబ్రహం, జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, పుష్పకృష్ణారెడ్డి, వీరారెడ్డితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలభివృద్ధి సాధ్యం



నాంపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చలమల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గానుగుపల్లి, చిన్న మహ్మదాపురం, మహ్మదా పురం, గట్లమల్లేపల్లి, అడవి తుమ్మలపల్లి, రేవళిల గ్రామాల్లో చేపట్టిన గడప గడపకు ప్రజా చైతన్యయాత్రను నిర్వహించారు. ఈ సంద ర్భంగా కృష్ణారెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ కాలం ను ండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. టిఆర్ఎస్ పాలనలో అవినీతి సొమ్మును కూడగట్టి ప్రజలకు లేని అమలు కాని పథకాలను ఎన్నికల్లో లబ్ది పొందేం దుకు ఎర వేస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ వస్తేనే పేదల బతుకులు మారుతాయని ఆశించిన ప్రజల ఆశలు కెసిఆర్ పాలనలో అడియాశలయ్యాయని విమర్శించారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ, నిరుద్యోగ భృతి, దళిత బంధు వంటి అన్ని పథకాలు హామీలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో ప్రజలను మభ్య పెడుతున్నాడని, ఎన్నికలు సమీపించే సరికి సంక్షేమ పథకాల పేరుతో నాటకాలాడుతూ మరోమారు ప్రజలను మోసం చేసేందుకు సిద్దమయ్యాడని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇందుకు గాను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మండల అధ్యక్షుడు కొమ్ముపాటి భిక్షం, పానుగంటి వెంకటయ్య, మట్టిపల్లి యాదయ్య, వెంకట్‌రెడ్డి, చాందుపాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి విశేష స్పందన

..నేడే గడువు చివరి తేది

...కిటకిటలాడుతున్న మీసేవా కేంద్రాలు

..గడువు పొడిగించాలంటున్న నాయకులు



చండూరు,9ఆగష్టు,ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకానికి ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పేదలకు ఇంటి నిర్మాణాలకు ఎలాంటి ఆర్థిక సహాయం చేయకపోవడంతో ప్రజల్లో నిరాశ నెలకొన్నది. కాగా ఎట్టకేలకు ప్రభుత్వం ఖాళీ స్థలం ఉన్నవారు ఇల్లు నిర్మించుకుంటే గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడంతో ఆశావహులు ధరఖాస్తు చేసు కోవడానికి మీ సేవా కేంద్రాలవద్దకు పరుగులు పెడుతున్నారు. ధరఖాస్తుతో పాటు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జత చేయాల్సి ఉండటంతో వాటికెకోంస బీసేవా కేంద్రాలవద్ద ధరఖాస్తుదారులు బారులు తీరారు. కాగా ప్రభుత్వం ఇచ్చిన మూడురోజుల గడువు జరిపోదని మరికొద్దిరోజులు గడువు పెంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## క్వీంట్ ఇండియా స్ఫూర్తితో ముందుకెళ్దాం: గాంధీ సంస్థల చైర్మన్ డా॥గున్నా రాజేందర్‌రెడ్డి



చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

క్వీట్ ఇండియా ఉద్యమ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ గాంధీ గ్లోబుల్ ఫ్యామిటీ సర్వసభ్య సమావేశం స్థానిక జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గాంధీ సంస్థల చైర్మన్ డా॥గున్నా రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు పాల్గొని ప్రసంగించారు. సహాయ నిరాయకఱణ ద్వారా సమరం సాగించి అలనాటి బ్రిటీష్ వారు మన దేశాన్ని వదిలి వెళ్ళాలని, క్వీట్ ఇండియా నినాదంతో ప్రజలతో చైతన్యాన్ని రగిలించి జాతిపితగా మన భారతీయుల హృదయాల్లో ప్రపంచ దూతగా చిరస్థాయిగా చరిత్రలో నిలిచా రన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. మహిళా చైతన్యం ద్వారా కుటుంబం, సమాజం ద్వారా దేశ ప్రగతి సాధ్య మౌతుందన్నారు. ఈ కార ్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర మహిళా కన్వీనర్ నాగమణి, రాధిక, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిబి.కృష్ణారావు, గాంధారి ప్రభాకర్, ప్రధాన కార ్యదర్శి డా॥యానాల ప్రబాకర్‌రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ గిరిధర్, గాంధీ సంస్థల మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, గాంధీ సంస్థల సభ్యులు తదితరులున్నారు.

## నీటి కుంటలో పడి చిన్నారి మృతి

కనగల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన పులకరం మల్లిఖార్జున్‌కు చెందిన కుమారుడు దృపద్(3) ప్రమాదవశాత్తు బుధవారం ఇ ంటి సమీపంలోని నీటి కుంటలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని తల్లి పావని తన కుమార్తె దాక్షాయనిని స్కూల్ బస్సు ఎక్కించ డానికి వెళ్లిన క్రమంలో కుమారుడు ఇంటి నుండి ఆడుకుంటూ వెళ్లి ఇంటి సమీపంలో పడిపోయాడని తెలిపారు. చిన్నారి తల్లి పావని, ఇతరులు దృపద్ కోసం గాలి ంచగా నీటి కుంటలో పడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుని తాత యాదయ్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు

మర్రిగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే కోమట ిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి జన్మదినం సందర్బంగా బుధ వారం మండల కేంద్రం లోని చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి మేతరి యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, రవీందర్‌రావు, ఏర్పుల శ్రీశైలం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## నేడు దివ్యాంగుల బస్‌పాస్‌ల పంపిణీ శిబిరం

మర్రిగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త

నేడు మండల కేంద్రంలో దివ్యాంగులకు నల్లగొండ ఆర్‌టిసి డిపో వారి ఆధ్వర్యంలో సబ్సిడీ బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్‌టిసి అధికారులు తెలిపారు. అర్హత కలిగిన దివా ్యంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జీరాక్స్, పాస్ ఫోటో, రూ. 50లతో శిబిరానికి వచ్చి బస్‌పాస్‌లను పొందాలన్నారు.

## ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం

చండూరు,9ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల 7వ వార్డులో కంభంపాటి సుగుణమ్మ అనే మహిళ ఇంట్లో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే ఆమె బుధవారం ఉదయం 9గంటలకు దేవుడికి దీపం పెట్టి వెళ్లడం జరిగింది. వెళ్లిన రెండుగంటల తరువాత దీపం ముందున్న పరదాకు అంటుకుని ఇంటి మొత్తానికి వ్యాపించగా, చట్టుపక్కలవారు గమనించి వారుతమ ఇండ్లనుండి నీళు తెచ్చి పోసి మంటలను ఆర్పివేశారు. కాగా అప్పటికే ఇంటిలో బట్టలు ,చద్దర్లు, బియ్యం బస్తాలు కొంత డబ్బు దగ్ధం అయ్యాయని తెలిపారు. కూలిపనులు చేసుకుని జీవించే ఆమెను ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆదివాసీ గిరిజనుల రిజర్వేషన్లు అమలు చేయాలి

మర్రిగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త



ప్రప ంచ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమావత్ శ్రీనునాయక్ మాట్లాడుతూ 12.49 ఎకరాలకు పోడు పట్టాలి వ్వకుండా గిరిజనులను ముఖ్యమంత్రి కెసిఆర్ మోసం చేశారని ఆరో పించారు. గిరిజనలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గిరిజన బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బన్సీలాల్, సొమ్లానాయక్, మంగమ్మ, ముత్యాలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలి

మర్రిగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు బేతం వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కా ంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పంతంగి సుధాకర్, ఇబ్రహీం, సాయికుమార్, నాగార్జున, శేఖర్, దేవేందర్, ధర్మ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ తవ్వకాలతో అమాయక విద్యార్థులు బలి

రెండు కుటుంబాల్లో విషాదం మిగిల్చిన మట్టి గుంతలు

మట్టి నీటి గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి



కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : ప్రైవేట్ వ్యక్తులు, కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం స్వంత పనులకై ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టిని తవ్వడంతో ఏర్పడిన నీటి గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్లకుంట గ్రామానికి చెందిన చిర్రా తిరపయ్య సునీత జీవాలు సాదుకుంటూ జీవనం సాగించే వారు. కోదాడలో ప్రభుత్వ హాస్టల్లో ఉండి హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్నాడు. జ్వరం రావడంతో గ్రామంలోని ఇంటికి వచ్చాడు. పోలంపల్లి స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు కాగా వారిలో పెద్ద కుమారుడైన పోలంపల్లి అనిల్‌కుమార్(13) కాపుగల్లు గ్రామంలో పదవ తరగతి చదువుతున్నాడు. అనిల్, ఉపేందర్‌లు స్నేహితులు కావడంతో అనిల్‌కు సంబంధించిన గేదెలు మేపడానికి వచ్చి మట్టి తీసిన గుంతలో పడి మృతి మృతి చెందారు. అనిల్‌కుమార్ తల్లి అన్నపూర్ణ అనిల్‌ను ఇంటికి పంపిద్దామని గేదెల వద్దకు వెతుక్కుంటూ వచ్చింది. గేదెలు మాత్రమే కనిపించడంతో కంగారు పడి వారి కోసం వెతుకుతున్న క్రమంలో మట్టి గుంట వద్ద పిల్లల ఆనవాళ్ళు, చెప్పులు కనిపించడంతో తల్లి కేకలు వేయడంతో గ్రామస్తులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి గుంతలో దిగి పిల్లల మృతదేహాలను బయటకు తీశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వ స్థలంలో కొంత మంది అక్రమార్కులు మట్టి తవ్వకాలు చేపడుతూ గుంతలు పూడ్చకుండా వదిలేయడంతో వాటిలో పడి అనేక మంగిది మృత్యువాత పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బంధువులు ఆందోళన నిర్వహించారు. అక్రమ తవ్వకాలకు కారణమైన వారిపై ఫిర్యాధు చేస్తే వారిపై చట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# శానిటేషన్ పనుల ఆకస్మిక తనిఖీ



నల్లగొండ అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

పట్టణంలోని పాతబస్తీలో శానిటేషన్ సిబ్బంది పనుల తీరును మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె.వి రమణాచారి బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. రికార్డులలో పొందుపరిచిన వివరాలను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఇచ్చిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. శానిటేషన్ సిబ్బందికి కావాల్సిన చేతి గ్లౌజులు, తదితర పరికరాలను వెంటనే అందజేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వైకుంఠదామ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో ఎక్కడెక్కడ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయో అక్కడ తనిఖీలు చేస్తామన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున ప్రజలు తమ చుట్టూ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. తడి, పొడి హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయిలో న వ్వచ్ఛ సంరక్షణ్ కార్యక్రమంలో పాల్గొంటున్నందున పట్టణమంతా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్‌తో పాటు 28వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల శ్రీను, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ సయ్యద్ మునవ్ అహ్మద్, ఏసిపి నాగిరెడ్డి, డీఈ నరసింహారెడ్డి, ఇన్‌స్పెక్టర్ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లాభదాయక పంటలు సాగు చేసేలా చైతన్యపరచాలి



ప్రభాతవార్త, సూర్యాపేట : రైతులు లాభదాయక పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులను చైతన్యపరచాలని వ్యవసాయాధికారులు భూముల వివరాలు నమోదు చేసేటప్పుడు పట్టణాలకు సమీపంలో ఉన్న మండలాల్లో వ్యవసాయేతర భూములను పరిశీలించి వ్యవసాయ భూములను మాత్రమే గణనలో నమోదు చేయాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం పట్టణంలో డిప్యూటీ డైరెక్టర్ శివకుమార్, సీపీవో వెంకటేశ్వర్లు, డీఏవో రామారావునాయక్‌లతో కలిసి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు జ్యోతిప్రజ్వలన చేశారు. జాతీయ స్థాయిలో 11వ వ్యవసాయ గణన నిర్వహించేందుకు గాను జిల్లా స్థాయిలో వ్యవసాయశాఖ, ప్లానింగ్ అధికారులకు రాష్ట్ర అర్థగణాంక శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాస్తవ గణన వివరాలను సేకరిస్తే వ్యవసాయ స్థితిగతులు, విధి విధానాల రూపకల్పనకు ఎంతగానో తోడ్పడతాయన్నారు. వ్యవసాయ గణన ఐదేళ్లకొకసారి నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణాధికారులు సన్న, చిన్న కారు రైతుల వివరాలు సాగు విస్తీర్ణం, పంటల వివరాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నమోదు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రత్యేక యాప్‌లో గణన వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ గణనకు కమిటీ ఏర్పాటు చేశామన్నారు. చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా సీపీవో, సభ్యులుగా వ్యవసాయశాఖ, హార్టికల్చర్ అధికారులు వ్యవహరిస్తారు. జిల్లాలో క్రాప్ బుకింగ్ విజయవంతంగా జరిగిందని, వ్యవసాయ గణన కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. మొదటి దశలో కమతలు వర్గీకరణ, రెండవ దశలో పంటలు, నీటి పారుదల వివరాలు, మూడవ దశలో ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం, వ్యవసాయ పరికరాల సమాచారం సేకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏవోలు, ఏడిఎలు, ఏఈవోలు, డిప్యూటీ ఎస్‌వోలు, అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ శివకుమార్, డిప్యూటీ ఎస్‌వో దీప్తి, ఎస్‌వో భరణి వివిధ అంశాలపై సులభంగా అర్థమయ్యే రీతిలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం సిహెచ్ బాబూజి, పశు సంవర్ధక అధికారి శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తులను బుధవారం నుండి స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం కలిగి ఉండి గతంలో ఇల్లు మంజూరు కాని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దరఖాస్తులు మహిళ పేరు ఉండేటట్లు చూడాలన్నారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దీని కోసం తహసీల్దార్ ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 12 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రూ.2.5లక్షల ఎల్‌ఓసీ అందజేసిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవల వెన్నుముక సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కలకుంట్ల మొదలయ్యని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చేర్పించగా అత్యవసర చికిత్స నిమిత్తం వెన్నుముక్క సర్జరీ కోసం సీఎం సహాయనిధి ద్వారా రూ.2,50,000ను ఎల్‌ఓసీ ద్వారా ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వం గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. వెన్నుముక్క సర్జరీ కోసం ఎల్‌ఓసీకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వానికి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సభ్యులందరూ ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ రఘునాథపురం గ్రామసర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ రోడ్డు బాధితులను ఢిల్లీకి తీసుకెళ్లిన గూడూరు నారాయణరెడ్డి



వలిగొండ, ప్రభాతవార్త : రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్ళినప్పుడు రీజనల్ రింగ్ రోడ్డు బాధితులను బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ఢిల్లీకి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. చిన్న, సన్నకారు రైతుల భూముల్లోంచి ట్రిపుల్ ఆర్ నిర్మాణం చేస్తే వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న రైతులు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని, కొంతమంది స్వార్థ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రైతుల భూముల్లోంచి ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చారని, మొదటగా ఏదైతే నేషనల్ హైవే అధికారులు వచ్చిన అలైన్మెంట్ ప్రకారం ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ చేయాలని గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు అండగా కేంద్ర మంత్రులను కల్పించాలని, ట్రిపుల్ ఆర్ బాధిత రైతులను ఢిల్లీకి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో రైతులు పాండు, మధుసూదన్‌రెడ్డి, అనిల్, ఆవుశెట్టి పాండు, బోయపల్లి మల్లారెడ్డి, యాదిరెడ్డి, వైకుంఠం, నరేందర్‌రెడ్డి, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన కోదాడ వాసుల చిరకాల వాంఛ

కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

కోదాడ 30 పడకల ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కోదాడ ప్రభుత్వ వైద్యశాల స్థాయిని పెంచాలని గత కొంత కాలంగా కోదాడ పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అనేక మంది ఎమ్మెల్యేలు కోదాడకు ఉన్నప్పటికీ కోదాడ ప్రజల డిమాండ్‌ను పట్టించుకోలేదు కాగా కోదాడ ప్రజల డిమాండ్‌ను చాలెంజ్‌గా తీసుకున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ఇటీవల సీఎం కెసిఆర్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి వంద పడకల వైద్యశాలగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. కాగా స్పందించిన సీఎం వెంటనే వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా మార్చాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల ప్రకారం అధికారులు వైద్యశాల స్థాయిని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. వైద్యశాల నిర్మాణానికి రూ. 26 కోట్లు వెంటనే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సీఎం కెసిఆర్‌కు కోదాడ పట్టణ ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. కోదాడ పట్టణ ప్రజల చిరకాల వాంఛను బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అభివృద్ధి మాంత్రికుడు సీఎం కెసిఆర్ అని కొనియాడారు.